



ఒంగోలులో అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

గ్రూపు-1 పరీక్ష ప్రశాంతం



పరీక్షా కేంద్రం నుంచి బయటకొస్తున్న అభ్యర్థులు

సెల్ ఫోన్‌తో కాపీయింగ్
ఒంగోలులోని ఓ కేంద్రంలో పట్టుబడిన అభ్యర్థి
మెయిన్‌లో...

రెండు పూటలా నిర్వహణ
3,734 మంది హాజరు
కేంద్రాలను పరిశీలించిన జేసీ

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17 : ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూపు-1 స్ర్కీనింగ్ పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. ఒంగోలులో ఆరు, టంగుటూరు మండలంలో రెండు, చీమకుర్తిలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షను రెండు సెషన్స్‌లో నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్ జరిగింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి 9.45 గంటల లోపే వెళ్లాల్సి ఉండటంతో ఉదయం 8.30 గంటలకే ఆయా కేంద్రాలకు చేరుకున్నారు. అక్కడ వారిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రంలోకి అనుమతించారు. రెండో సెషన్ మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకూ జరిగింది. రెండుపూటలు కలిపి పరీక్షకు మొత్తం 6,116 మంది హాజరుకావాల్సి ఉండగా 3,734 మంది రాశారు. 2,382 మంది గైర్హాజరయ్యారు. ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, నాగార్జున డిగ్రీ కాలేజీలోని పరీక్షా కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తనిఖీ చేశారు. చీఫ్‌లకు పలు సూచనలు చేశారు.

నేటి నుంచి పది పరీక్షలు

హాజరుకానున్న 30,928 మంది విద్యార్థులు
170 కేంద్రాల ఏర్పాటు

ఒంగోలు (విద్య), మార్చి 17 : జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభవుతున్నాయి. అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. 30,928 మంది విద్యార్థులు హాజరుకానుండగా, వారి కోసం 170 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరగనున్నాయి. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని నేరుగా హాజరయ్యేందుకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హాల్ టికెట్‌పై ప్రధానోపాధ్యాయుడి సంతకం కోసం ఒత్తిడి చేయకుండా విద్యార్థులను డౌన్‌లోడ్ హాల్ టికెట్లతో అనుమతించాలని ఆ ఉత్తర్వుల్లో పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్యూ ఆర్ కోడ్ కలిగి ఉన్న ప్రశ్నపత్రాలను ఉపయోగిస్తున్నారు. దీని వలన ప్రశ్నపత్రాలు లీకైతే అవి ఏ జిల్లా, ఏ పరీక్షా కేంద్రం, ఏపరీక్షా హాలు, ఏ విద్యార్థి నుంచి బయటకు వచ్చిందని వెంటనే తెలుసుకునే అవకాశం ఏర్పడింది.

పరీక్షా కేంద్రాలున్న స్కూళ్లలో ఒంటిపూట బడులు

పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పరీక్ష కేంద్రాలు ఉన్న స్కూళ్లకు పరీక్షలు జరిగే రోజుల్లో సెలవు దినంగా ప్రకటించారు. తాజాగా మధ్యాహ్నం సెషన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఆ ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 6నుంచి 9 విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తారు. ఉదయం రెగ్యులర్, మధ్యాహ్నం ఓపెన్ స్కూల్ పరీక్షలు జరిగే పాఠశాలలకు మాత్రం పరీక్షలు జరిగినన్ని రోజులు సెలవు దినాలుగా ప్రకటించారు.

దండులా కదిలెళ్లారు!

'ప్రజాగళం'కు అనూహ్య స్పందన

ఉమ్మడి జిల్లా నుంచి భారీగా వెళ్లిన కూటమి శ్రేణులు, అభిమానులు
స్వచ్ఛందంగా తరలిన తెలుగు తమ్ముళ్లు
సమీప ప్రాంతాల నుంచి భారీగా హాజరు
డబ్బు, మద్యం ఇవ్వకుండానే బొప్పూడి వైపు జనం



ప్రజాగళం సభలో కొండయ్య, విజయ్‌కుమార్, అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు, నాగేశ్వరరావు తదితరులు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి బీజేపీతో ఎన్నికల అవగాహన కుదుర్చుకుని ఎన్‌డీఏలో చేరిన తరువాత మూడు పార్టీల ఆధ్వర్యంలో తొలిసభను జిల్లా సమీపంలోని బొప్పూడి వద్ద నిర్వహించారు.



ప్రజాగళం సభకు బస్సులో వెళ్తున్న పాకల టీడీపీ కార్యకర్తలు



సభకు వెళ్లే వారికి భోజనాలు వడ్డిస్తున్న మార్కాపురం మాజీఎమ్మెల్యే కందుల

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకర్గ పరిధిలో ఉన్న ఆప్రాంతం జిల్లాకు సమీపం కావడంతో భారీ జనసమీకరణ బాధ్యతలను మూడు పార్టీల నాయకత్వం జిల్లా నాయకులపై మోపింది. దీనికితోడు ఎక్కడికక్కడ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న టీడీపీ అభ్యర్థులు జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై జనసమీకరణలో వారిని భాగస్వాములను చేశారు. దీంతో అన్ని ప్రాంతాల నుంచి మూడు పార్టీల శ్రేణులు సభకు తరలివెళ్లడం కనిపించింది. ఈవిషయంలో ప్రధాన పాత్ర తెలుగుదేశం పార్టీ పోషించగా కొన్ని నియోజకవర్గాల నుంచి జనసేన వారు కనిపించారు. బీజేపీ నాయకుల్లో ముఖ్యులే సభకు తరలివెళ్లడం కనిపించింది. అందిన సమాచారం మేరకు సభ జరిగిన ప్రాంతానికి మరింత చేరువలో ఉన్న పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు తరలివెళ్లారు. ఆతరువాత ఉమ్మడి జిల్లాలోని తూర్పుప్రాంతంలో ఉన్న ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి, కందుకూరు, దర్శి నియోజకవర్గాల నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రజాగళంకు టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు కదిలి వెళ్లడం కనిపించింది. అందులో ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 10వేల నుంచి 15వేల మంది వరకూ ఉన్నారు. ఆతరువాత పశ్చిమప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లారు. దూరప్రాంతంలో ఉన్న గిద్దలూరు, మార్కాపురంకు సంబంధించి కూటమి నుంచి ఒక్కో నియోజకవర్గం నుంచి 5వేల మందికిపైన బయల్దేరి వెళ్లారు.

ప్రజాగళం విజయవంతంలో కూటమిలోని ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతల పాత్ర కీలకంగా కనిపించింది. ఇటు టీడీపీ, ఇతర మిత్రపక్షాల నేతలు, కార్యకర్తలు.. అటు అభిమానులతోపాటు సాధారణ ప్రజానీకం కూడా ఒక దండులా తరలివెళ్లింది. అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కదిలివెళ్లారు. పార్టీ శ్రేణుల సమీకరణలో ఆయా నియోజకవర్గాల టీడీపీ అభ్యర్థులు, ఇతర నాయకులు ప్రధాన పాత్ర పోషించారు. ఇటీవల అభ్యర్థుల ఎంపిక పూర్తికావడంతో రంగంలో ఉన్న వారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేశారు. దీంతో జిల్లా నుంచి 2లక్షల మందికి పైగా ప్రజాగళం సభకు హాజరైనట్లు అంచనా వేస్తున్నారు.

పోలవరం వద్ద ఆగిన ట్రాఫిక్

దర్శి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన శ్రేణుల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రవికుమార్ చేసిన ప్రయత్నం ఫలించింది. నియోజకవర్గం నుంచి 10వేల మందికి పైగా సభకు తరలివెళ్లారు. వారి కోసం రవికుమార్ నియోజకవర్గంలోని పోలవరం వద్ద మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. పశ్చిమ ప్రాంతం నుంచి సభకు వెళ్ళే వారు కూడా అక్కడ ఆగి భోజనాలు చేశారు. దీంతో దర్శి నుంచి అద్దంకి మీదుగా జాతీయ రహదారికి వచ్చే మార్గంలో ట్రాఫిక్ సమస్య ఎదురైంది. ఇలా మరికొన్ని ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ ఇబ్బందితో కొన్ని వందల వాహనాలు జనగళం సభ వద్దకు వెళ్లకుండానే వెనుతిరగడం కనిపించింది. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమైన సమయంలో పోలీసులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది.

డబ్బులు ఇవ్వలేదు... లిక్కరు లేదు

జనసమీకరణలో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారే తప్ప ఎక్కడా సభకు వచ్చిన వారికి డబ్బులు ఇచ్చినట్లు కానీ, లిక్కరు సరఫరా చేసినట్లు కానీ కనిపించ లేదు. అయితే ప్రతి నియోజకవర్గం నుంచి టీడీపీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు సొంత వాహనాల్లోనే సభకు తరలారు. టీడీపీ నాయకులు ఆశించిన దానికన్నా సభకు ఎక్కువ మంది హాజరవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయింది. అయితే జిల్లాలోని పశ్చిమప్రాంత నాయకులు సుదూర ప్రాంతం కావడంతో ఆయా గ్రామాల వారికి భోజన ఏర్పాట్లు చేసుకోవడం కనిపించింది.

సభా ప్రాంగణంలోకి వెళ్లలేకపోయిన కొంతమంది శ్రేణులు

ట్రాఫిక్ ఆంక్షలు, అప్పటికే సభా ప్రాంగణానికి వెళ్లే ప్రాంతాలన్నీ ట్రాఫిక్ సమస్యలో చిక్కుకోవడంతో జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి వెళ్లిన టీడీపీ శ్రేణులు, ప్రజలు ప్రజాగళం జరిగిన ప్రాంతానికి కూడా చేరుకోలేకపోయారు. మార్టూరు, బొప్పూడి ప్రాంతాల్లోనే వీరి వాహనాలు ఆగిపోయాయి. బొప్పూడి వద్ద నుంచి సభా ప్రాంగణానికి వెళ్లే దారి కూడా కిటకిటలాడడంతో నడిచి వెళ్లే వారు సైతం ఇబ్బంది పడ్డారు.



ప్రజాగళం సభకు హాజరైన మాగుంట, దామచర్ల, రాఘవరెడ్డి, రియాజ్



కనిగిరిలో బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఉగ్ర



దర్శిలో కార్లను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి రవికుమార్, పాపారావు

నేటి నుంచి ఇంటర్ మూల్యాంకనం

విధులకు నియమితులైన వారు గైర్హాజరైతే కఠిన చర్యలు
ఆర్ఐవో సైమన్‌విక్టర్

ఒంగోలు (విద్య), మార్చి 17 : ఇంటర్ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి స్థానిక ఏకేవీకే జూనియర్ కళాశాలలో ప్రారంభమవుతుందని బోర్డు ఆర్ఐవో ఎ.సైమన్‌విక్టర్ తెలిపారు. మూల్యాంకన విధులకు ఇంటర్మీడియేట్ విద్యా మండలి ఉత్తర్వులు పొందిన వారు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. మూల్యాంకనం నాలుగు విడతలుగా జరుగుతుందన్నారు. ఈనెల 18నుంచి తెలుగు, ఆంగ్లం, హిందీ, గణితం, పౌరశాస్త్రం సబ్జెక్టులు, 22 నుంచి భౌతిక శాస్త్రం, అర్థశాస్త్రం, 26నుంచి కెమిస్ట్రీ, హిస్టరీ, 28నుంచి బోటనీ, జువాలజీ కామర్స్ సబ్జెక్టుల మూల్యాంకనం జరుగుతుందన్నారు. అధ్యాపకులు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, ఒక్కొక్కరికి రూ.25వేల అపరాధ రుసుం విధిస్తామన్నారు. కళాశాల జ్ఞాన భూమి పోర్టల్ లాగిన్‌ను నిలిపివేస్తామని హెచ్చరించారు. ప్రిన్సిపాళ్లు ఇంటర్మీడియెట్ బోర్డు లాగిన్ నుంచి స్పాట్ వాల్యుయేషన్ ఉత్తర్వులను డౌన్‌లోడ్ చేసుకొని అధ్యాపకులందరినీ మూల్యాంకన విధులకు పంపించాలని కోరారు.

ఎన్నికలు ముగిసే వరకూ స్పందన రద్దు

కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు (కలెక్టరేట్), మార్చి 17 : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ)ను రద్దు చేసినట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సీఈసీ నోటిఫికేషన్‌ను జారీ చేసిందన్నారు. కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ స్పందన కార్యక్రమం ఉండదని చెప్పారు. ప్రజానీకం ఈ విషయాన్ని గమనించి అర్జీలు ఇచ్చేందుకు ఒంగోలు రావద్దని ఆయన కోరారు.



కల్యాణం.. కమనీయం..

మార్కాపురంలోని జవహర్‌నగర్ కాలనీలో వెలసిన ఆమలక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం శ్రీత్రిదండి చినజీయర్ స్వామి స్వీయ పర్యవేక్షణలో సీతారాముల కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డీవీ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలెం చెంచయ్య, కోశాధికారి వై.వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

- మార్కాపురం వన్‌టౌన్

ప్రజారోగ్యంతో చెలగాటం

వైద్యశాల ఏర్పాటుకు సహకరించని పాలకులు
మంజూరై పది నెలలు.. అయినా రోగులకు అందని సేవలు
పాత పీహెచ్‌సీ భవనాన్ని ఖాళీ చేయని సచివాలయ సిబ్బంది
వైసీపీలో వర్గపోరుతో ప్రారంభంకాని సచివాలయ భవనాలు

పామూరు, మార్చి 17 : ప్రజారోగ్యంతో వైసీపీ నాయకులు చెలగాటమాడుతున్నారు. ఒకపక్క ప్రభుత్వ నిర్లక్ష్యం, మరోవైపు స్థానికంగా ఉన్న వర్గపోరు పామూరులో రెండో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు అడ్డంకిగా మారింది. దీంతో ప్రజలకు వైద్య సేవలందడం లేదు. ప్రతి మండలంలో రెండు ప్రాథమిక వైద్యశాలలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను స్థానిక అధికారపార్టీ ప్రజాప్రతినిధులు గాలికొదిలేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రాథమిక వైద్యశాల ఉండేది. రోగుల సంఖ్య పెరగడంతో టీడీపీ ప్రభుత్వ హయాంలో దాన్ని సీహెచ్‌సీగా మార్చి తూర్పుబైపాస్ ప్రాంతంలో రూ.3కోట్లతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు. సీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని 30 పడకల ఆసుపత్రికి తరలించారు. దీంతో పాత పీహెచ్‌సీ భవనం ఖాళీగా ఉంది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ సచివాలయాల ఏర్పాటులో భాగంగా ఖాళీగా ఉన్న పాత పీహెచ్‌సీ భవనంలో మూడు సచివాలయాలను ప్రారంభించింది. దీంతోపాటు సింగిల్ విండో కార్యాలయాన్ని కూడా అక్కడకు మార్చారు.

పాత పీహెచ్‌సీ భవనం ఖాళీ చేయని సచివాలయ సిబ్బంది

పామూరుకు 10 నెలల క్రితం రెండో పీహెచ్‌సీ మంజూరైంది. దీంతో పాత పీహెచ్‌సీ భవనంలో ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు వైద్యాధికారులు ప్రయత్నించారు. అయితే అందులో ఉన్న సచివాలయాలు, సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది ఖాళీ చేయడం లేదు. దీంతో వైద్యులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇదిలావుండగా నూతన సచివాలయాల నిర్మాణం పూర్తయినప్పటికీ అధికార పార్టీ నాయుల మధ్య వర్గపోరుతో అవి ప్రారంభానికి నోచుకోవడం లేదు. పాత పీహెచ్‌సీని ఖాళీ చేయించాలని వైద్యులు, ప్రజలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయింది. రెండో వైద్యశాల ఏర్పాటులో భాగంగా కోలోకేటెడ్ పీహెచ్‌సీ మంజూరై దాదాపు 10 నెలలైంది. అందుకు ఇద్దరు డాక్టర్‌లను, ఒక హెల్త్ సూపర్ వైజర్‌తోపాటు ఆరోగ్య కార్యకర్తలను కూడా నియమించారు. ఈ పీహెచ్‌సీ ప్రారంభమైతే 10 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గ్రామ సచివాలయాల భవనాలు సిద్ధంగా ఉన్నా అధికార పార్టీ నాయకుల మధ్య అనైక్యత కారణంగా అవి ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇటు వైద్యశాలలో ఉన్న సచివాలయాల సిబ్బంది గదులను అప్పగించడం లేదని ప్రజలు, వైద్య సిబ్బంది అంటున్నారు. చేసేది లేక వైద్య సిబ్బంది బొట్ల గూడూరు వైద్యశాలకు వెళ్లి విధులు నిర్వర్తిస్తున్నారు. 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ పీహెచ్‌సీకి రోగులు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రోగులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పాత పీహెచ్‌సీ భవనాన్ని సచివాలయ సిబ్బంది ఖాళీ చేయించి, వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.



నిర్మాణాలు పూర్తి చేసుకొని ఉన్న సచివాలయాలు



మద్దిపాడు మండలం నుంచి కదిలివెళుతున్న నాయకులు



ఉప్పుగుండూరులో..



ఒంగోలు నుంచి సందడిగా వెళుతున్న శ్రేణులు

ఊరూ..వాడా..కదిలే..!

బొప్పూడి సభకు ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నుంచి భారీ స్పందన

వేలాదిగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

జంటగా సాగిన జనసేన

ఒంగోలు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా బొప్పూడిలో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రజాగళం సభకు జిల్లాలోని తూర్పుప్రాంతానికి చెందిన మూడు నియోజకవర్గాల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాల నుంచి తెలుగు తమ్ముళ్లు వందలాది వాహనాల్లో వేలాదిగా తరలివెళ్లారు. ఒంగోలు నుంచి మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు నుంచి మాజీ ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్, కొండపి నుంచి ఎమ్మెల్యే డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి, యువనేత దామచర్ల సత్యలు ఆ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కార్యకర్తలను కదిలించారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు కూడా ఫుల్‌జోష్‌లో ఉన్న నేపథ్యంలో మరింత కదలిక కనిపించింది. పార్టీ ఇన్‌చార్జిలుగా ఉన్న ు కొన్ని వాహనాలను సమకూర్చగా, స్థానిక నేతలు కొంత మంది చొరవ చూపి కొన్నింటిని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఒంగోలు నియోజకవర్గం నుంచి దాదాపు 150 బస్సులలో నేతల పర్యవేక్షణలో శ్రేణులు తరలగా, సొంత వాహనాల్లోనూ భారీగానే వెళ్లారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో 135 బస్సులు, మరో 140 వాహనాలను నేతల పర్యవేక్షణలో ఏర్పాటు చేయగా 100కుపైగా సొంత వాహనాలలోనూ తెలుగు తమ్ముళ్లు సభకు బయలుదేరారు. కొండపి సెగ్మెంట్‌లో దాదాపు 200 బస్సులు, ఇతర వాహనాలలో నేతల పర్యవేక్షణలో పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10నుంచి 12 వేలకు తగ్గకుండా పార్టీ శ్రేణులు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలు గ్రామాలలో టీడీపీ శ్రేణుల సందడి కనిపించింది. అలాగే పలు గ్రామాల నుంచి జనసేన కార్యకర్తలు కూడా అధికంగానే వెళ్లినట్లు సమాచారం.

ఒంగోలు నుంచి భారీగా..

ఒంగోలు(కార్పొరేషన్): బొప్పూడి వద్ద నిర్వహించిన ప్రజాగళం సభకు ఒంగోలు నియోజకవర్గం నుంచి ఆ పార్టీల శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. ఆదివారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయం వద్ద నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 150 బస్సులలో కార్యకర్తలతో పాటు అదనంగా మరో 250 కార్లలో పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్ళారు. ఈ మేరకు ఒంగోలులో మూడుపార్టీల కూటమితో నగరమంతా సందడి నెలకొంది. ఆయా పార్టీల జెండాలతో కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లను ఇక్కడి నేతలు అందుబాటులో ఉంచారు. అంతకుముందు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్, జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్‌తోపాటు ముఖ్య నేతలు బొప్పూడి బయలుదేరి వెళ్ళారు.



ఒంగోలు నుంచి భారీగా తరలివెళ్తున్న నాయకులు



నినాదాలు చేస్తున్న మద్దిపాడు నాయకులు, కార్యకర్తలు

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: ఎన్డీఏ కూటమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం సభకు పెద్ద ఎత్తున మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాలలో తరలివెళ్లారు. ఉప్పుగుండురులో సభకు తరలివెళుతున్న వాహనాలను నియోజకవర్గ సమన్వయకర్త కూరపాటి శంకరరావు, మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కాట్రగడ్డ చంద్రబాబు, ఐటీడీపీ మండల అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్‌చార్జ్ కనగాల శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



టంగుటూరు నుంచి బయలుదేరిన విజయకుమార్, వెంకటేశ్వర్లు



బస్సు కోసం ఎదురుచూస్తున్న ఎం.నిడమలూరు కేడర్

టంగుటూరులో..

టంగుటూరు: మండలంలోని అన్ని దారులూ బొప్పూడి వైపే నడిచాయి. తెలుగుదేశం, జనసేన, బీజేపీ సభకు మండలం నుంచి మూడు వేల మంది రావాలని ఉమ్మడి పార్టీలు పిలుపునివ్వగా అంతకు మంచి పార్టీల శ్రేణులు చిలకలూరిపేట సభకు తరలివెళ్లారు. మండలానికి ఆర్టీసీ బస్సులు వస్తాయని ముందుగా ప్రచారం చేశారు. చివరి సమయంలో ఆర్టీసీ వారు బస్సులు ఇవ్వకపోవడంతో మూడు పార్టీల నాయకులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. అప్పటికప్పుడు ప్రైవేట్ బస్సులు ఏర్పాటు చేసుకున్నారు. తెల్లవారే సరికి గ్రామాలకు ఆర్టీసీ బస్సులొస్తాయని ముందుగా నాయకులు చెప్పగా ఉదయానికి అవి రాకపోవడంతో పార్టీ శ్రేణులు కంగారు పడ్డారు. ఇంతలో ప్రైవేట్ బస్సులు గ్రామాలకు చేరుకోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. మండలం నుంచి మొత్తం 20 ప్రైవేట్ బస్సులు, 10 వ్యాన్లు, 30 కార్లలో మొత్తం 3వేలకు పైగా పార్టీ కార్యకర్తలు చిలకలూరిపేటకు తరలివెళ్లారు. మోటారు సైకిళ్లపై అత్యధికంగా యువత తరలింది. వీరికి టీడీపీ నేత కామని విజయకుమార్, జనసేన నాయకుడు రాంబాబు, బీజేపీ నాయకుడు బెల్లం కోటేశ్వరరావు నాయకత్వం వహించారు. ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ చివరి నిముషంలో ఆర్టీసీ వారు మొండి చెయ్యి చూపినా ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేసుకున్నామని, ఆర్టీసీకి ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

సింగరాయకొండలోనూ...

సింగరాయకొండ: చిలకలూరిపేట సమీపంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభకు మండలంలోని 10 గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. 30 బస్సులు, 40 కార్లలో గ్రామగ్రామాన టీడీపీ నాయకులు, కార్యకర్తలు సభకు కదిలి వెళ్లారు. వీరితో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూడా అధిక సంఖ్యలో బొప్పూడి సభకు వెళ్లారు.

మర్రిపూడి మండలం నుంచి....

మర్రిపూడి: ప్రజాగళం సభకు మండలం నుంచి టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిల స్వీయ పర్యవేక్షణలో ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాల్లో బొప్పూడిలో జరిగే టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం సభకు వెళ్లారు. ప్రతి గ్రామానికి కార్యర్తలను తరలించేందుకు బస్సులను కేటాయించారు. మండలం నుంచి 5వేలకు పైగా బస్సులు, కార్లలో సభకు బయలుదేరినట్లు అంచనా.

టీడీపీలో భారీగా వైసీపీ నేతల చేరిక

● పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన చంద్రబాబు



చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరుతున్న ప్రసాద్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17: ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్య అనుచరులు భారీగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట, ఆయన తనయుడు రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో వారికి ముఖ్యనేతలుగా ఉన్న వందలాది మంది వైసీపీని వీడి తెలుగుదేశంలోకి చేరగా చంద్రబాబు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. గోల్డ్‌మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, సూపర్ బజారు మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, వైసీపీ ముఖ్యనాయకులు మార్నేని లక్ష్మీనారాయణ, జరుగుమల్లి మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, రాచర్ల మాజీ జడ్పీటీసీ కుప్పా రంగసాయి, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ కండే శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నాయకులు రత్నరాజు, మిరియాల నీరజ, చెరుకూరి ఆదిలక్ష్మి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, అంజలి గ్రానైట్ ప్రతినిధి విజయకుమార్, అన్సర్, శివతో పాటు మరో 50 మందికి పైగా ఒంగోలు నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరినీ చంద్రబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

మాగుంట కార్యాలయంలో కోలాహలం

శ్రీనివాసులురెడ్డి, రాఘవరెడ్డిలకు సత్కారంతోపాటు బొకేలతో అభినందనలు ● మద్దతు తెలిపిన వివిధ వర్గాల ప్రజలు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17 : తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువపారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డిల కార్యాలయంలో కోలాహలంగా మారింది. ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నగరంతో పాటు వివిధ నియోజకవర్గాలకు చెందిన టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో పాటు వివిధ వర్గాల ప్రజలు మర్యాదపూర్వకంగా మాగుంటను కలిశారు. టీడీపీ సీనియర్ నాయకులు టీవీశ్రీరామమూర్తి, మోహన్‌రావుతో పాటు జనసేన పార్టీ నాయకుడు జడా బాలనాగేంద్రరావుతో పాటు పలువురు ఆపార్టీ నాయకులు శ్రీనివాసులురెడ్డిని సత్కరించడంతో పాటు రాఘవరెడ్డికి బొకేలు అందజేసి అభినందించారు. కాగా నగరంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన మాగుంట అభిమానులు, వైసీపీ నాయకులు మాగుంటను కలిసి మద్దతు తెలిపారు.

బొప్పూడికి ర్యాలీగా..

కాగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్డీఏ కూటమి బహిరంగ సభకు మాగుంట నేతృత్వంలో భారీ ర్యాలీతో వాహనాలు తరలివెళ్ళారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మాగుంట అభిమానులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి శ్రీనివాసులురెడ్డి, రాఘవరెడ్డిలు కలిసి ర్యాలీగా వెళ్ళారు. కార్యక్రమంలో బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి, తాతా ప్రసాద్, ఘనశ్యాం, పమ్మి బద్రీరెడ్డి, కండే శ్రీనివాసులు, అన్సర్, కరీముల్లా పాల్గొన్నారు.

నేటి నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

హాజరుకానున్న 6,918 మంది విద్యార్థులు

34 కేంద్రాల ఏర్పాటు

జిల్లా జైలులో తొలిసారి పరీక్షా కేంద్రం

ఒంగోలు(విద్య), మార్చి 17 : జిల్లాలో ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఓపెన్ స్కూలు సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయన్నారు. పరీక్షలు ప్రతి రోజు మధ్యాహ్నం 2.30నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయి. ఇంటర్ పరీక్షలకు 5258 మంది విద్యార్థులు హాజరవుతుండగా అందుకోసం 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పదో తరగతి పరీక్షలకు 1660 మంది హాజరవుతుండగా 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తొమ్మిది ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతోపాటు లోపలికి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను నిషేధించారు. పరీక్షల టైం టేబుల్ ప్రకారం ఆయా తేదీల్లో పబ్లిక్ లేదా సాధారణ సెలవుదినాలుగా ప్రభుత్వం ప్రకటించినప్పటికి పరీక్షలను యాథావిధిగా జరుగుతాయన్నారు.

జిల్లా జైలులో కేంద్రం..

ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదో తరగతి పరీక్షలను మొదటి సారిగా పరీక్షలకు హాజరవుతున్న ఖైదీల కోసం ఒంగోలులోని జిల్లా జైలులో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కూడా ఓపెన్ స్కూలు పరీక్షలు రాసేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఒంగోలు జిల్లా జైలులోని ఏడుగురు ఖైదీలు పరీక్షలకు హాజరయ్యేందుకు ఫీజు చెల్లించారు. దీంతో వీరి కోసం జైలులో ప్రత్యేకంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా పరీక్ష నిర్వహించేందుకు ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, ఒక ఇన్విజిలేటర్‌ను నియమించారు. వీరి కోసం ప్రత్యేక బండిళ్లలో ప్రశ్నపత్రాలను రాగా వాటిని పోలీస్‌స్టేషన్ స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు.

ఘనంగా మహిళా దినోత్సవం



ఘంటసాల చిత్రపటం వద్ద కళాకారుల నివాళి

ఒంగోలు(కల్చరల్) మార్చి 17: ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్‌రూము ప్రాంగణంలో శనివారం రాత్రి మహిళా దినోత్సవం కార్యక్రమాలు ఒంగోలు కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు గాయకులు పలుచిత్రాల పాటలతో ప్రేక్షకులను అలరించారు. నిర్వాహకులు మాగంటి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో మహిళలు, గాయకులకు, పలు రంగాల్లో విశిష్టసేవలు అందిస్తున్న వారికి అవార్డులను అందజేశారు. విశాఖపట్నానికి చెందిన మను వల్లాకు ఎస్.జానకి జీవనసాఫల్య పురస్కారం, విజయవాడ సుహాసినికి చిత్ర గౌరవ పురస్కారం, హైదరాబాద్‌కు చెందిన చాందినీకి వాణీ జయరాం పురస్కారం, మార్కాపురానికి చెందిన ఎ.ఝాన్సీరాణికి భానుమతి పురస్కారం అందజేశారు. అదేవిధంగా డాక్టర్ మద్దాలి మాధవరావును సైతం బిరుదు ప్రదానంతో నిర్వాహకులు సత్కరించారు. విద్యారంగంలో సేవలు అందిస్తున్న కొప్పోలు గాయత్రి మౌనిక, సమాజ సేవారంగంలో నున్నా హరిప్రియా దేవి, పౌర గ్రంథాలయ సేవలో కాసు ఆదిలక్ష్మి, సాహిత్య సంగీత రంగాలలో డాక్టర్ మున్నంగి రాజకుమారిలు పురస్కారాన్ని అందుకోగా ఈతముక్కలకు చెందిన టి.వెంకట్‌ను యూత్ ఐకాన్ అవార్డుతో సత్కరించారు. గాయకులు రత్తయ్య సహకారాన్ని అందించగా ఐ.మురళీకృష్ణ, పొన్నూరి వెంకటశ్రీనివాసులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. నరసం అధ్యక్షురాలు అరుణ, డాక్టర్ మల్లికార్జునరావు, కె.మాణిక్యరావు, హరిబాబు, ఎంవీ.రమణ, కనకారావు, మూర్తి, విమల, భాగ్యలక్ష్మి, డి.ఉషారాణి, డి.భవాని, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సహాయపడాలి



పౌష్టికాహారాన్ని అందిస్తున్న దాతలు

ఒంగోలు(కల్చరల్) మార్చి 17: సమాజంలోని పేదలకు చేతనైన సహాయం చేయాలని ప్రముఖ సంఘ సేవకులు మారెళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. ఒంగోలులోని సాగర్ హోటల్ అధినేత దేవారెడ్డి తిరుపతిరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శరత్‌బాబు, అరుణ దంపతులు శివం ఫౌండేషన్ అనాథ శరణాలయంలో ఆదివారం పౌష్టికాహారం, దోమతెరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోచూరి శ్రీదేవి, బాలకృష్ణ, మన్నం శేషయ్య, నాగాంజనేయులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

టీడీపీ కార్యకర్తకు బీఎన్ నివాళి



సుభాష్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మార్చి 17: తిమ్మసముద్రం క్రిష్టియన్ పాలెంనకు చెందిన టీడీపీ కార్యకర్త ఇంటూరి సుభాష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఆదివారం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బీఎన్.విజయ్‌కుమార్ నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్‌కుమార్, మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, గ్రామ అధ్యక్షులు మంగమూరి మధు తదితరులు పాల్గొన్నారు.

ద్వంద్వ డ్యూటీలతో టీచర్ల ఆందోళన

ఒంగోలు(విద్య), మార్చి 17: జిల్లాలో కొందరు ప్రాథమిక పాఠశాలల టీచర్లకు పదో తరగతి రెగ్యులర్, మధ్యాహ్నం ఓపెన్ స్కూలు పరీక్షలకు రెండు డ్యూటీలు వేయడం పట్ల వారు ఆదోళన చెందుతున్నారని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఒక టీచర్ రెండు డ్యూటీలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. టీచర్లకు ఇన్విజిలేషన్ డ్యూటీలు వేసినందున పాఠశాలల్లో టీచర్లు లేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులు స్పందించి అసంబద్ధాలను తొలగించాలని కోరారు.

వచ్చేనెల 14న అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాలు



మాట్లాడుతున్న వెంగళరావు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17 : ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో వచ్చే నెల 14వతేదీన ఒంగోలులోని అంబేడ్కర్ భవన్‌లో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు తెలిపారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 14వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక హెచ్‌సీఎం కళాశాల నుంచి అంబేడ్కర్ భవన్ వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం అక్కడ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే రోజు అన్ని గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంటా సుబ్బారావు, చిట్టిమాల సంపత్‌కుమార్, దుగ్గిరాల విజయకుమార్, సురేష్, మేడికొండ విద్యాసాగర్, చప్పిడి ప్రియతం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు

నాగులుప్పలపాడు, మార్చి 17 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఒంగోలు రూరల్ సీఐ అజయ్‌కుమార్, ఎస్సై బ్రహ్మనాయుడు నేతృత్వంలో ఆదివారం తిమ్మసముద్రం, ఈదుమూడి, ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు గ్రామాలలో సెంట్రల్ ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు కవాతు చేపట్టారు.

ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలి



ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17: ప్రతి ఒక్క ఓటరూ నిరాసక్తిని వీడి ఉత్సాహంగా, బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి డాక్టర్ బి.రవి, వీఎస్. జ్యోతి కోరారు. కార్మికశాఖ సహకారంతో ఆదివారం ఒంగోలులోని సీఎంఆర్ షాపింగ్ మాల్ తదితర ప్రాంతాల్లో ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులు మాట్లాడుతూ ఓటింగ్ ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ పవన్‌కుమార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, మేనేజర్ ఖాసీం రియాజ్ పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా గుండె వైద్యశిబిరం

టంగుటూరు, మార్చి 17 : మండలంలోని ఆలకూరపాడులో సోమవారం ఉచిత మెగా గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సాయిబాబా మందిరం ప్రతినిధి హరిబాబు తెలిపారు. సాయిబాబా గుడి మందిరం వద్ద ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. విజయవాడ హెల్ప్ హాస్పటల్స్ వారి వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. గుండెకు సంబంధించిన కొన్ని వైద్య పరీక్షలు ద్వారా గుర్తించిన వారికి ఉచితంగానే ఈసీజీ, 2డీ ఈకో, వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఆయాసం, గుండెనొప్పి, గుండెదడ, గుండె మంట, గుండె బరువుతోపాటుగా ఎక్కువ కాలం నుండి బీపీ, షుగర్ ఉన్న రోగులకు వైద్య పరీక్షలు చేసి వైద్యుల సూచన మేరకు రూ.12,500 విలువైన యాంజియోగ్రామ్ విజయవాడలోని ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా తీస్తారని హరిబాబు వివరించారు. ఆలకూరపాడుతోపాటు సమీప గ్రామాల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అంబేడ్కర్ జాతీయ సహకార బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న జగదీష్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 16: సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు అంబేడ్కర్ జాతీయ సహకార బ్యాంక్ కోసం మేనిఫెస్టోలో చేర్చాలని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని జేఏసీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకు లక్ష్యాలు ఏ విధం గా అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీల్లో వెనుకబడిన విద్యార్థికి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అంబేడ్కర్ జాతీయ సహకార బ్యాంకు ఉపయోగపడుతుందన్నారు. ఆ దిశగా అన్ని పార్టీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, మార్కు, సూర్య కృష్ణ, రామ, అశోక్, రాజీవ్, రత్నరాజ్ పాల్గొన్నారు.

పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేయడం దుర్మార్గం

● ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17: తాను పార్టీ మారుతున్నట్లు తనపై దుష్ప్రచారం చేయడం దారుణంగా ఉందని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ తెలిపారు. ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉన్న తాతా ప్రసాద్ టీడీపీలో చేరారని, పొరపాటున ఇంటి పేరు మార్పు రావడంతో తాను పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. అయితే వాట్సాప్ గ్రూపుల్లో కూడా తాను పార్టీ మారుతున్నట్లు ట్రోలింగ్ చేయడం దుర్మార్గంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంగోలు(కల్చరల్) మార్చి 17: ఒంగోలులోని గోరంట్ల మల్టీప్లెక్స్ దగ్గర ఉన్న మేము సైతం ఫౌండేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా వైద్యశిబిరం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆడపిల్లలకు చదువు కోసం ఆర్థిక సహాయం, వృద్ధుల కోసం ఆశ్రమాల నిర్మాణం, గోశాల సంరక్షణ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు రాజకుమార్ నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, స్మార్ట్ విజన్ కంటి ఆస్పత్రి సిబ్బంది, జయశీల రావు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, భూపతి రమేష్, సుధీర్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


తొడగొడుతున్న యువతి..


సల్నాడు జిల్లా బొప్పూడి ప్రజాగళం సభకు హాజరైన జనం


ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, మోదీ, పవన్


ప్రజాగళం సభకు వస్తున్న అమరావతి మహిళలు

ప్రజాగళం.. ప్రభంజనం

జనం జనం ప్రభంజనం.. బొప్పూడి ప్రజాగళం జనసంద్రమైంది. ఆదివారం భానుడు భగభగ మండిస్తున్నా తగ్గేదిలేదన్నట్లుగా తరలివచ్చిన అశేష జనం హర్షాతిరేకాలతో బొప్పూడి సభా ప్రాంగణం దద్దరిల్లింది. బొప్పూడికి ఇటు చిలకలూరిపేట, అటు మార్టూరు వరకు 16వ నెంబరు జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. యువకులు వృద్ధులు, మహిళలు పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారు కూటమి జెండాలు చేబూని బొప్పూడి వైపు కదలిరావడంతో జాతీయ రహదారిపై జన సునామీ ఆవిష్కృతమైంది. చలో బొప్పూడి అంటూ కార్యకర్తలు, నేతలు, అభిమానులు ఒక ప్రవాహంలా తరలిరావడంతో మధ్యాహ్నం మూడు గంటలకే సభా ప్రాంగణం మొత్తం జనంతో కిటకిటలాడింది. జనసునామీని చూసిన అధినేతలు ఆనందపరవశులయ్యారు. మోదీ అయితే చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. బొప్పూడి వేదికగా త్రిమూర్తులైన ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ, జనసేన అధి నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్నికల శంఖారావం పూరించారు. అభివృద్ధి లేక అప్పులు.. దోపిడీ దాష్టీకాలు.. అవినీతి అప్రజాస్వామిక పాలనను అంతం పలకాలని నేతలు పిలిపిచ్చారు. జెండాలు వేరైనా అజెండా ఒకటేనని.. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే కూటమికి ఓటేసి ఆశలు, ఆకాంక్షలు, సాకారం చేసుకోవాలని సందేశమిచ్చారు.

- చిలకలూరిపేట






ప్రజాగళం సభలో మూడు పార్టీల అభిమానులు


ఉత్సాహంగా యువతులు..


బాబు,పవన్, పురందేశ్వరి అభివాదం...


మోదీతో బాబు మాటామంతీ..


జానపదుల నృత్యాలు..


మహిళలు, కార్యకర్తల ఉత్సాహం..





హనిమిరెడ్డి ఎక్కడ?

రెండు రోజులుగా కనిపించని వైసీపీ అద్దంకి అభ్యర్థి

సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ • గాలిస్తున్న అయోధ్యరామిరెడ్డి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పానెం హనిమిరెడ్డి అదృశ్యమయ్యారు. ఆదివారం ఆయన ఫోన్ కూడా స్విచ్ఛాఫ్‌లో ఉంది. దీంతో ఆపార్టీ నాయకులు ఆయన ఆచూకీ కోసం ప్రయత్నించడం ప్రారంభించారు. జగన్ ఇటీవల అద్దంకి అభ్యర్థిగా హనిమిరెడ్డిని ప్రకటించారు. రెండు రోజుల నుంచి ఆయన నియోజకవర్గంలో కనిపించడం లేదు. ప్రకటించిన అభ్యర్థులతో మాట్లాడి కొన్ని విషయాలను చేరవేసేందుకు వైసీపీ అధిష్ఠానం రీజనల్ కోఆర్డినేటర్లకు కొన్ని సూచనలు చేసింది. అందులో భాగంగా బాపట్ల జిల్లా కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న అయోధ్యరామిరెడ్డి ఆదివారం హనిమిరెడ్డి కోసం ప్రయత్నించగా ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆయన ఏమయ్యారంటూ మిగిలిన ముఖ్య నేతలకు అయోధ్యరామిరెడ్డి ఫోన్ చేస్తున్నారు. ఆదివారం రాత్రికి కూడా ఆయన అందుబాటులోకి రాకపోవడంతో ప్రకాశం జిల్లాకు చెందిన కొందరు నేతలకు కూడా అయోధ్యరామిరెడ్డి ఫోన్ చేసి హనిమిరెడ్డి ఎక్కడ, ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. నియోజకవర్గంలో లేరు అంటున్నారు. దీంతో వైసీపీ నేతల్లో కలవరం మొదలైంది. కొంతమంది నేతలైతే పట్టుబట్టి హనిమిరెడ్డిని రంగంలోకి తెచ్చింది రాజ్యసభ సభ్యుడు వైవీ.సుబ్బారెడ్డి అని, ఆయన్నే అడగాలంటూ సూచించినట్లు తెలిసింది. అభ్యర్థుల జాబితా ప్రకటించాక ఎవరికీ అందుబాటులోకి లేకుండా పోవడం వైసీపీ నేతల్లో పెద్ద చర్చనీయాంశమైంది. అభ్యర్థుల ప్రకటన అనంతరం నియోజకవర్గంలో చురుగ్గా పనిచేయాల్సిన హనిమిరెడ్డి ముఖ్య నేతలకు కూడా అందుబాటులో లేకుండా వెళ్లడంతో వైసీపీ నేతల్లో అనేక అనుమానాలు ఆరంభమయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

• వారిలో ఒకరు ఒంగోలువాసి


వేణుగోపాల్(ఫైల్)

కోరుట్ల రూరల్, మార్చి 17 : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఒంగోలు నగరానికి చెందిన బడికెల వేణుగోపాల్ (30) 25 ఏళ్ల క్రితం మల్యాల మండల ముత్యంపేట గ్రామంలో తన తండ్రితో వచ్చి నివాసం ఉంటున్నాడు. వేణుగోపాల్ మేస్త్రీగా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పనుల్లో భాగంగా వేణుగోపాల్ ఆదివారం ఉదయం కొండగట్టుకు చెందిన పసులేటి శ్రీకాంత్ (23), కొమరం వెంకటేష్ (40)తో మెట్‌పల్లికి ద్విచక్రవాహనంపై బయల్దేరారు. కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు. ఈ సంఘటనలో పసులేటి శ్రీకాంత్, కొమరం వెంకటేష్ సంఘటన స్థలంలో మృతి చెందారు. బడికెల వేణుగోపాల్ తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిపోయాడు. గమనించిన స్థానికులు వేణుగోపాల్‌ను జగిత్యాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ రవిబాబు వైసీపీకి రాజీనామా



టంగుటూరు, మార్చి 17 : వాసేపల్లిపాడుకు చెందిన ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు వైసీపీకి రాజీనామా చేశారు. ఈనెల 14న తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డికి పోస్టు ద్వారా పంపించారు. ఈసందర్భంగా ఆదివారం రవిబాబు మాట్లాడుతూ అంబేడ్కర్ విదేశీ విద్యా పథకానికి పేరు మార్చి జగనన్న విదేశీ విద్య పథకం అని పెట్టడాన్ని ఒక దళితుడుగా జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. ప్రపంచంలో అంబేడ్కర్‌కు మించిన గొప్పవాళ్లు లేరని నమ్మిన తనను ఈవిషయం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని చెప్పారు. ఎస్సీలకు సంబంధించిన 26 సంక్షేమ పథకాలను రద్దు చేసిన మీరు దళితులను ఉద్ధరిస్తారంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేసి దళితుల ఉద్ధరణకు పైసా అయినా విడుదల చేశారా అని అడిగారు. వైసీపీ పాలన రౌడీ రాజ్యమని తన ఆవేదన వ్యక్తం చేశారు.

శాస్త్రీయ సంగీతానికి ఆదరణ పెరగాలి

• ప్రముఖ సంగీత విద్వాంసుడు మోహనకృష్ణ


మాట్లాడుతున్న మోహనకృష్ణ

ఒంగోలు(కల్చరల్) మార్చి 17: మన వారసత్వ సంపదైన శాస్త్రీయ సంగీతాన్ని ఆదరించాల్సి అవసరం, బాధ్యత ప్రజలు అటు ప్రభుత్వాలపై ఉందని ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు డీవీ.మోహనకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులో త్యాగరాజ స్వామి ఉత్సవాలలో పాల్గొనటానికి వచ్చిన ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా అనేక విషయాలపై ముచ్చటించారు. గతంలో జమీందారీలు కళలను పోషించేవారని, అయితే క్రమేణా వాటికి పోషణ తగ్గుతున్నదన్నారు. ప్రస్తుతం యువత సినీ సంగీతం మోజులో ఉన్నారని, శాస్త్రీయ సంగీతాన్ని నేర్చుకున్న వారు సైతం సినీరంగం వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీతాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన మంగళంపల్లి బాలమురళీకృష్ణ దగ్గర శిష్యరికం చేయటం తన అదృష్టమని, తనను ఆయన సొంత కుమారుడిలా ఆదిరించారని చెప్పారు. శాస్త్రీయ సంగీతం సినిమా సంగీతానికి తల్లి వంటిదని, తల్లిని ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఇదే అంశంతో తాను స్వర రాగ సమ్మోహనం కార్యక్రమాన్ని చేపట్టానని, ఏడు సంవత్సరాలు దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందం కలిగించిందని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు తాను ఐదారు వందల మందికి శాస్త్రీయ సంగీతంలో శిక్షణనిచ్చానని, ఇప్పటికీ ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ దానిని నేర్పటానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇక ప్రభుత్వపరంగా శాస్త్రీయ సంగీతం ఇతర కళలకు ఎటువంటి సహాయ సహకారాలు అందటం లేదన్నారు. గత డిసెంబరులో ఆంధ్ర ప్రదేశ్ సంగీత అకాడమీ చేపట్టిన కార్యక్రమాలకు తెలుగు సంగీత విద్వాంసులను పిలవకుండా తమిళనాడుకు చెందిన వారిని పిలిచి కార్యక్రమాలు ఇవ్వటం ఆశ్చర్యం కలిగిందని చెప్పారు.

ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయాలి

• రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 17 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియామావళిని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఆదివారం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోపు ప్రభుత్వ ఆస్తులపై ఉన్న అన్ని రకాల వాల్ రైటింగ్‌లు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగ్‌లు, బ్యానర్లు, జెండాలు వంటివి ఇప్పటికే తొలగించాలన్నారు. వివిధ పబ్లిక్ ఆస్తులైన బహిరంగ ప్రదేశాలు, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మునిసిపల్ సమావేశప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన ప్రకటనలు, గోడలపై రాతలు, పోస్టర్లు, కటౌట్లను తొలగించాలని ఆదేశించారు. సి-విజన్ మానటరింగ్, ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన రోజువారీ నివేదికలను ఎప్పటికప్పుడు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీలత, ఏవో శ్రీకాంత్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

రసరాగభరితం త్యాగరాజ ఆరాధనోత్సవం




త్యాగరాజ కృతులు పాడుతున్న గాయకులు, పాల్గొన్న భక్తులు

ఒంగోలు(కల్చరల్) మార్చి 17: స్వరరాగ సుధ సంస్థ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి జరిగిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం రసరాగ భరితంగా కొనసాగింది. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోదుమూడి సుధాకర్, పోపూరి రంగనాథ్, వ్యవస్థాపక కార్యదర్శి కుందుర్తి శ్రీనివాసమూర్తిల అధ్వర్యంలో ఒంగోలు నగరం కేశవస్వామిపేట శ్రీప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా త్యాగరాజ స్వామి వారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గంధము పూయరుగా అనే త్యాగరాజ కీర్తనకు చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన అలరించింది. ఇక ప్రముఖ వైద్యులు డాక్టర్ కేఆర్‌వీ.ప్రసాద్ వీణా కచ్చేరి, కుందుర్తి శ్రీనివాసమూర్తి, కార్తికేయ, కె.సరోజిని, టి.గీత తదితరుల త్యాగరాజ కీర్తనల గానం సైతం ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఎ.ఫణికుమార్ నాట్యప్రదర్శన, పోపూరి గౌరీనాథ్, ఈదుమూడి సుధాకర్‌ల గాత్ర కచ్చేరిలు ప్రేక్షకులను భక్తిపారవశ్యంలో ఓలలాడించాయి. అనంతరం ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు, కళారత్న డీవీ.మోహనకృష్ణ తన గాత్ర కచ్చేరితో ప్రేక్షకుల హృదయాలను రంజింపజేశారు. ఆయన ఆలపించిన పలు త్యాగరాజ స్వామి కృతులు ప్రేక్షకుల కరతాళధ్వనులందుకున్నాయి. మృదంగంపై కె.అరవింద్, వయోలిన్‌పై పి.నందకుమార్‌లు వాద్య సహకారాన్ని అందజేశారు. అనంతరం మోహనకృష్ణను ఘనంగా సత్కరించి గాన సుధాకర బిరుదును ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కె.మురళీధర్‌రెడ్డి, బి.రామగోపాల్‌రెడ్డి, రామచంద్రుని రమేష్‌కృష్ణ, టి.పురుషోత్తమరావు, ఈవో డి.రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నియోజకవర్గ పరిధిలో మూడు చెక్‌పోస్టులు

జేసీ గోపాలకృష్ణ


మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

చీమకుర్తి, మార్చి 17 : ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఎన్ పాడు ఆర్వో, జేసీ గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగు మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి కోడ్ ఉల్లంఘన చేయకుండా చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గ సరిహద్దులైన మర్రిచెట్లపాలెం, మద్దిపాడు గ్రోత్‌సెంటర్, నాగులుప్పలపాడు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నగదు రూపంలో రవాణా చేసేటపుడు తగిన ఆధారాలు ఉండకపోతే సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. వలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకూడదన్నారు. సోషల్ మీడియా గ్రూపుల్లో ఎన్నికలకు సంబంధించి అభ్యంతరకర పోస్టుల పై నిరంతర నిఘా ఉంటుందని హెచ్చరించారు. సజావుగా ఎన్నికల జరిగే విధంగా అందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో కమిషనర్ ఈశ్వరరాజు, తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నాగులుప్పలపాడు, మార్చి 17 : మండలంలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద ఎన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవోలు తిరుమలశెట్టి రవి, ఈవీ.రమణయ్య తెలిపారు. మండల పరిధిలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అమ్మనబ్రోలు జడ్పీ హైస్కూల్‌లో 130, గురుకుల పాఠశాలలో 127, బి.నిడమానూరు జడ్పీ హైస్కూల్ 199, ఉప్పుగుండూరు జడ్పీ హైస్కూల్ 127, ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో 120 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు.

టంగుటూరులో..

టంగుటూరు: మండల పరిధిలోని టంగుటూరు, మర్లపాడులో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాష్యం హైస్కూల్, చైతన్య హైస్కూల్‌తోపాటు మర్లపాడులోని హైస్కూలులో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాలుగు కేంద్రాల్లో కలిపి మొత్తం 552 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45వరకు పరీక్ష జరుగుతుంది. పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తారు. ఈ సారి ప్రతి సబ్జెక్టుకు కేవలం ఒక్క పేపర్ పరీక్షతోనే సరిపెడుతున్నారు. ఒక్క సైన్స్ పరీక్ష మాత్రం పీఎస్ ఒక్క రోజు, ఎన్ఎస్ ఒక్కరోజు జరిగుతాయని ఎంఈవో బాలాజీ తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి 35 మంది ఇన్విజిలేటర్లను నియమించామని, కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

టీడీపీ వైపే నాయకుల అడుగులు


నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన కుటుంబాలు

- వైసీపీని వీడిన రాచర్ల జడ్పీటీసీ మాజీ సభ్యురాలు
- మార్కాపురంలోనూ టీడీపీ గూటికి 50 కుటుంబాలు

గిద్దలూరు, మార్చి 17 : గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీకి రోజూ షాక్ తగులుతూనే ఉంది. తాజాగా రాచర్ల జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బత్తిని లలితకుమారి, ఈమె భర్త అయిన చోళ్లవీడు మాజీ సర్పంచ్ బత్తిని వెంకటేశ్వరరావు వైసీపీకి రాజీనామా చేశారు. వీరు తమ అనుచరులతో టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. తమ రాజీనామాపత్రాలను వైసీపీ జిల్లా అధ్యక్షుడికి పంపినట్లు బత్తిన లలితకుమారి, ఆమె భర్త వెంకటేశ్వరరావు తెలిపారు. 40 ఏళ్లగా రాజకీయాల్లో ఉన్నామని, వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి రోడ్ల మరమ్మతులు, కుంటలు, చెరువులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, రామన్నకతువ, గుండ్లమోటు ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వలన భూగర్భజలాలు అడుగంటి సాగు, తాగునీటి సమస్యలు ఏర్పడ్డాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం విషయంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదిఏమైనా వీరి రాజీనా మా రాచర్ల మండలంలో ముఖ్యంగా చోళ్లవీడు పంచాయతీలో వైసీపీకి షాక్ తగిలినట్లు అయింది. వీరు అనుచరులతో భారీ స్థాయిలో టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది.

మార్కాపురం రూరల్ : మండలంలోని భూపతిపల్లి, మిట్టమీదపల్లి గ్రామాలలోని 50 వైసీపీ కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో భూపతిపల్లి పంచాయతీ బొడిచర్ల ఎస్సీ కాలనీలో బిక్కి రాంచంద్రుడు, కాటమల హనుమంతు, కాటమల రామాంజినేయులు, కాటమల చిన్నహనుమంత్, కాటమల సత్యామయ్య, కాటమల ప్రశాంత్, కాటమల బాలచిన్నయ్య, బిక్కి శేఖర్, అక్కల పెద్దగాలెయ్య, అక్కల చిన్నగాలెయ్య, అక్కల అంజి, సలగాల చెన్నకేశవులు, సలగాల వెంకటేశ్వర్లు, నేరెళ్ల జాన్ తదితర 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఎస్టీ కాలనీలో జగన్నాథం, శ్రీనివాసులు, వెంకటస్వామి, గరికపాటి రామారావు, గరికపాటి సమయ, శ్రీరామ్ ప్రసాద్, శ్రీరమ్ వెంకటేశ్వర్లు, శ్రీరామ్ తిమ్మక్క, శ్రీరామ్ కుమరక్క, పొన్నర్సు నవీన్ కుమార్, పొన్నర్సు జాన్ పాల్, పొన్నర్సు వెంకటమని, గరికపాటి పద్మావతి, గరికపాటి గంగ, గరికపాటి నారాయణ, గరికపాటి రామారావు తదితర 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గత ఐదేళ్ల నుంచి ఎస్సీ, ఎస్టీలకు చేసిందేమి లేదన్నారు. కందుల నారాయణరెడ్డితోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధ్యమని అప్పుడే తమ బతుకులు బాగుపడతాయని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు భూపతి పల్లి పంచాయతీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డి గెలుపు కోసం భార్య ప్రచారం

గిద్దలూరు టౌన్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపు కోసం ఆయన భార్య పుష్పలీల పలువురు మహిళలను కలిసి మద్దతు కోరుతున్నారు. ఆదివారం పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న పలు కుటుంబాలను ఆమె కలిశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిల ఉమ్మడి అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. అందరూ కలిసి ఆయన విజయం కోసం కృషి చేయాలని కోరారు. గడిచిన టీడీపీ ప్రభుత్వ హయాంలో శాసనసభ్యునిగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. టీడీపీ, జనసేనల ఉమ్మడి మానిఫెస్టోలోని పలు అంశాలను మహిళలకు వివరించారు. మహిళల అభ్యున్నతి కోసం టీడీపీ అనేక అంశాలను చేర్చిందన్నారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు మాట్లాడుతూ తామంతా స్థానికంగా ఉండే అశోక్‌రెడ్డికి మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు.


మహిళల మద్దతు కూడగడుతున్న పుష్పలీల

అవీ..ఇవీ..

తాగునీరు లేక ప్రయాణికుల ఇక్కట్లు


కంభం బస్టాండ్‌లో ప్రయాణికులు

కంభం, మార్చి 17 : కంభం బస్టాండ్‌లో ప్రయాణికులు తాగేందుకు నీరు కూడా లేక పోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఆ మాత్రం చొరవ కూడా చూపక పోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునికీకరించిన తరువాత స్వచ్ఛంద సేవాసంస్థలు ప్రయాణికుల కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. అయితే ఈ ఏడాది వారు కూడా ఇంకా ముందుకు రాలేదు. దీంతో అనివార్యంగా దప్పిక తీర్చుకోవడానికి బస్టాండ్‌లో హోటళ్లు, కూల్‌డ్రింక్ షాపుల వద్ద నీటిని కొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ బస్టాండ్‌కు గిద్దలూరు, బేస్తవారపేట, కడప, మార్కాపురం తదితర రూట్ల నుంచి నిత్యం బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీగా ఉండే బస్టాండ్‌లో నీరు లేక ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో అధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పోలేరమ్మకు ఉగాది జాతర


పోలేరమ్మవారు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 17: మార్కాపురం పట్టణ శివార్లలో వెలసిన అల్లూరి పోలేరమ్మకు ఉగాది ముందు నిర్వహించే రెండో ఆదివారం జాతర వైభవంగా నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్లు వండి నైవేద్యం సమర్పించారు. నాగుల పుట్టలో పాలుపోసి నాగశిలలకు పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ దాసరి వెంకటేశ్వర్లు, ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

ఆర్థిక సాయం అందజేత

గిద్దలూరు, మార్చి 17 : వాసవి కుటుంబ సురక్ష పథకం ద్వారా ఇటీవల మృతిచెందిన దిండుకుర్తి సీతారామయ్య కుటుంబానికి 1.58 లక్షల రూపాయల చెక్కును వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సూరె చెంచయ్య అందచేశారు. ఈకార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రతినిధులు సూరె నాగేశ్వరరావు, గర్రె పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెమలిగుండ్లలో దుకాణాల అద్దె వేలం

గిద్దలూరు, మార్చి 17 : నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థానంలో వ్యాపార విక్రయాల కోసం అధికారులు వేలంపాట నిర్వహించగా రూ.35.86 లక్షల ఆదాయం లభించింది. తలనీలాల కోసం నిర్వహించిన పాట రూ.28.01 లక్షలు, కొబ్బరికాయల విక్రయానికి రూ.7.71 లక్షలు, నెమలిగుండం వద్ద ఫొటోలు తీసేందుకు రూ.14వేలకు వ్యాపారులు పాడుకున్నట్లు దేవస్థాన కమిటీ ఛైర్మన్ ఓబులేసు, ఈవో రమేష్ తెలిపారు. కొబ్బరిచిప్పలను పోగుచేసుకునే పాట, చెప్పులు భద్రపరిచే పాటకు సంబంధించి ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- హాజరు కానున్న 688 విద్యార్థులు

పెద్ద దోర్నాల, మార్చి 17: నేటి నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈవో మస్తాన్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 284 మంది విద్యార్థులు, వసంత జూనియర్ కళాశాలలో 250 మంది, రవీంద్ర ఉన్నత పాఠశాలలో 154 మంది మొత్తం 688 మంది పరీక్షలు రాసే విధంగా మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ఉదయం గం.9.30ని.ల నుండి గం.12.45ల వరకు జరుగుతాయన్నారు. కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు, అందుబాటులో ఉన్నాయన్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్‌మెంటు అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించినట్లు చెప్పారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరిసరాల్లో ఉండే జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలన్నారు.

రెండు సెంటర్లల్లో టెన్త్ పరీక్షలు

దొనకొండ, మార్చి 17 : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల కేంద్రమైన దొనకొండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో సాంబశివరావు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్‌లుగా రమణయ్య, ఖాదర్‌మస్తాన్‌ను నియమించినట్లు చెప్పారు. మొదటి సెంటర్‌లో 250, రెండవ సెంటర్‌లో 245 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9-30 గంటల నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు విద్యార్థులు 9 గంటల సమయంకు కేంద్రంలో ఉండాలని ఆలస్యంగా వస్తే అనుమతించడం జరగదన్నారు. రెండు కేంద్రాల్లో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో తెలిపారు.

కురిచేడు : కురిచేడులో పదవ తరగతి పరీక్షలకు 580 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఎంఈవోలు వస్రాం నాయక్, సీహెచ్.సుబ్బారావు తెలిపారు. వైఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రంలో 220 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కేంద్రంలో 230, బాలికల ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

ఇద్దరు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు గాయాలు


గాయపడ్డ విశ్రాంత సైనికులు

గిద్దలూరు టౌన్, మార్చి 17 : మోటార్ సైకిల్‌పై వెళుతూ మూలమలుపు వద్ద అదుపుతప్పి కిందపడిన ఘటనలో ఇద్దరు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు రాచర్ల మండలం గౌతవరం గ్రామానికి చెందిన మార్తోట సూరిబాబు, మాదాసు బాలరంగయ్యలు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు. వీరు మోటారుబైకుపై వెళుతూ.. తిమ్మాపురం సమీపంలోని స్విమ్మింగ్‌పూల్ వద్ద మలుపు తిరుగుతూ అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గుండెపోటుతో కాపు సంఘం నేత మృతి


తుపాకుల వెంకటయ్య

బేస్తవారపేట, మార్చి 17 : బేస్తవారపేట మండల కాపు సంఘం అధ్యక్షుడు, బేస్తవారపేటలోని కళ్యాణి సినిమా థియేటర్ యజమాని తుపాకుల వెంకటయ్య(83) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈయన గతంలో వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా కొనసాగారు. సోమవారం మధ్యాహ్నం ఆర్‌కె.నగర్ జంక్షన్ నుండి బేస్తవారపేట మీదుగా సోమవారపేటకు అంతిమయాత్ర కొనసాగుతుందని ఆయన బంధువులు తెలిపారు.

రెండు బైకులు ఢీ- ముగ్గురికి తీవ్రగాయాలు


పొదిలిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

పొదిలి, మార్చి 17 : రెండు బైకులు ఎదురెదురు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పొదిలి-దర్శి మార్గంలో ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటన లో పొదిలికి చెందిన అంజాద్ భాష, చరణ్‌తేజ్‌లకు, రాజంపల్లి గ్రామానికి చెందిన గుర్రపుశాల నాగార్జునలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకొని క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమచికిత్స చేయించు కొని మెరుగైన వైద్యంకోసం ఒంగోలు తరలించారు.

కోడి పందెం జూదరుల అరెస్టు

ముండ్లమూరు, మార్చి 17 : మండలంలోని తమ్మలూరు సమీపంలోని చిలకలేరు వద్ద కోడి పందాలు ఆడుతున్నట్లు దర్శి ఎస్ఈబీ సీఐ బీ సుందర రామయ్యకు ఆదివారం సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడిలో 11 మంది పందెపు రాయుళ్లు, ఆరు కోళ్లు, పది కత్తులు, 8,460 నగదు పట్టుపడినట్టు సీఐ సుందర రామయ్య తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది ఉన్నారు.

సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాలు : అన్నా

మార్కాపురం, మార్చి 17: పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాలలో ముందుకు వెళుతున్నానని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో మార్కాపురం ఆర్యవైశ్య సంఘం, వ్యాపార సంస్థల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.

వైసీపీని వీడిన పోలవరం వాసులు

టీడీపీలో చేరిన 50 బీసీ కుటుంబాలు


టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎంపీపీ వెంకటరావు

ముండ్లమూరు, మార్చి 17 : మండలంలోని పోలవరం బీసీ కాలనీకి చెందిన 50 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి ఆదివారం మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరంతా శంకరాపురం వచ్చి మాజీ ఎంపీపీ వెంకటరావు ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకొని అనంతరం ప్రజాగళం సభకు తరలి వెళ్ళారు. వైసీపీ పార్టీలో బీసీలకు విలువ లేదని, ఆ పార్టీకి గుడ్ బై చెప్పామన్నారు. పార్టీలో చేరిన వారిలో వల్లెపు తిరుపతిరాయుడు, సుబ్బారావు, కుంచాల సుబ్బారావు, చల్లా సుధాకరరావు, అంజయ్య, వల్లెపు అంకమరావు, తిమ్మిశెట్టి రాం బాబు, వల్లెపు అంకమరావు, మరో 40 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

బసవాపురంలో టీడీపీలో చేరికలు

మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని బసవాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కట్టా చిన వెంకం బొట్లు ఆధ్వర్యంలో 150 మంది వైసీపీని వీడి ఆదివారం టీడీపీలో చేరారు. మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.

పరీక్షలు అంతా 'ఓపెన్'

పొదిలి, మార్చి 17 : విద్యార్థులు, వివిధ ప్రైవేట్ ఉద్యోగులకు ఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యథేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నాయి. ఓపెన్ పరీక్షల పేరుతో పదవతరగతి, ఇంటర్ ధ్రువీకరణ పత్రాల వారి అవసరాలను నిర్వాహకులు విచ్చలవిడిగా సొమ్ము చేసుకుంటున్నారు. ముందుగా పరీక్షలకు హాజరయ్యేవారికి అనుమతులు ఉన్న విద్యాసంస్థలు, మధ్యవర్తుల ద్వారా గ్యారెంటీ పాస్ అనే ఆశ చూపుతున్నారు. పరీక్షకు హాజరైతే చాలు అన్ని తాము చూసుకుంటామని భరోసా ఇస్తున్నారు. ఎంపిక చేసు కున్న కేంద్రాలలో ప్రణాళిక ప్రకారం ముందుగానే కావలసిన వారిని ఇన్విజిలేటర్లుగా నియమించుకుంటున్నారు. ఆ క్రమంలో ఒకరికి బదులు మరొకరితో పరీక్షా పత్రాలు రాయించేందుకు సర్వసిద్ధం చేసుకుంటునారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రమోషన్‌ల కోసం విద్యా ర్హతల కోసం అవసరమైన చిరుద్యోగులు అధికంగా ఈ ఓపెన్ పరీక్షలకు హాజరౌతుంటారు. వీరి అవసరాన్ని సొమ్ము చేసుకొనేందుకు కొంత మంది కోటరీగా ఏర్పడి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. విద్యాశాఖ అధికారులు సైతం పరీక్షల నిర్వహణాపై సరైన దృష్టి సారించడం లేదనే అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు. ఈ ఏడాది ఇంటర్, పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం పొదిలి జూనియర్ కాలేజీ, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఇంటర్, జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి పరిక్షలు నిర్వహించేందుకు కేంద్రాలను ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారు లు దృష్టి సారించి పరీక్షల ప్రక్రియ అపహాస్యం కాకుండా చూడాలని పులువురు కోరుతున్నారు.

కోడ్‌తో మాయమైన ఫ్లెక్సీలు


దర్శిలో తొలగించిన ఫ్లెక్సీలు

దర్శి, మార్చి 17 : ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దర్శి పట్టణంలో ప్రధాన వీధుల్లో ఉన్న ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఒక్కసారిగా మాయమయ్యాయి. ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు శనివారం సాయంత్రం నుంచే ప్రచార పోస్టర్లను వెనువెంటనే తొలగించారు. ఫ్లెక్సీలను తొలగించడంతోపాటు రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు పర్యటించి అక్కడక్కడా ఉన్న రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ ఈఆర్‌వో లోకేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ పార్టీల, ప్రజలు ఎన్నికల కోడ్‌ను పాటించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దొనకొండ : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే అధికారులు అప్రమత్తమై ఆదివా రం దొనకొండలోని రాజకీయ పార్టీల ప్రచార ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, పోస్టర్‌లను తొలగించారు. రెవెన్యూ పంచాయతీ సిబ్బంది దొనకొండలోని ప్రధాన రహదారుల్లో ఇటీవల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, పోస్టర్‌లు, తోరణాలను తొలగించారు. రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు తొడిగారు.

హనిమిరెడ్డి ఎక్కడ?

- రెండు రోజులుగా కనిపించని అద్దంకి అభ్యర్థి
- సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్
- గాలిస్తున్న అయోధ్యరామిరెడ్డి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పానెం హనిమిరెడ్డి అదృశ్యమయ్యారు. ఆదివారం ఆయన ఫోన్ కూడా స్విచ్ఛాఫ్‌లో ఉంది. దీంతో ఆపార్టీ నాయకులు ఆయన ఆచూకీ కోసం ప్రయత్నించడం ప్రారంభించారు. జగన్ ఇటీవల అద్దంకి అభ్యర్థిగా హనిమిరెడ్డిని ప్రకటించారు. రెండు రోజుల నుంచి ఆయన నియోజకవర్గంలో కనిపించడం లేదు. ప్రకటించిన అభ్యర్థులతో మాట్లాడి కొన్ని విషయాలను చేరవేసేందుకు వైసీపీ అధిష్ఠానం రీజనల్ కోఆర్డినేటర్లకు కొన్ని సూచనలు చేసింది. అందులో భాగంగా బాపట్ల జిల్లా కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న అయోధ్యరామిరెడ్డి ఆదివారం హనిమిరెడ్డి కోసం ప్రయత్నించగా ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆయన ఏమయ్యారంటూ మిగిలిన ముఖ్య నేతలకు అయోధ్యరామిరెడ్డి ఫోన్ చేస్తున్నారు. ఆదివారం రాత్రికి కూడా ఆయన అందుబాటులోకి రాకపోవడంతో ప్రకాశం జిల్లాకు చెందిన కొందరు నేతలకు కూడా అయోధ్యరామిరెడ్డి ఫోన్ చేసి హనిమిరెడ్డి ఎక్కడ, ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. నియోజకవర్గంలో లేరు అంటున్నారు. దీంతో వైసీపీ నేతల్లో కలవరం మొదలైంది. కొంత మంది నేతలైతే పట్టుబట్టి హనిమిరెడ్డిని రంగంలోకి తెచ్చింది రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అని, ఆయన్నే అడగాలంటూ సూచించినట్లు తెలిసింది. అభ్యర్థుల జాబితా ప్రకటించాక ఎవరికీ అందుబాటులోకి లేకుండా పోవడం వైసీపీ నేతల్లో పెద్ద చర్చనీయాంశమైంది. అభ్యర్థుల ప్రకటన అనంతరం నియోజకవర్గంలో చురుగ్గా పనిచేయాల్సిన హనిమిరెడ్డి ముఖ్య నేతలకు కూడా అందుబాటులో లేకుండా వెళ్లడంతో వైసీపీ నేతల్లో అనేక అనుమానాలు ఆరంభమయ్యాయి.

ప్రజాగళానికి తరలిన శ్రేణులు


ప్రజాగళం సభకు వెళుతున్న టీడీపీ కార్యకర్తలు

మార్కాపురం, మార్చి 17: టీడీపీ, జనసేన, బీజేపీలు ఉమ్మడిగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో బొప్పూడి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభకు ఆ మూడు పార్టీల కేడర్ కదిలి వెళ్లింది. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన మార్కాపురం ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ మార్కా పురం అసెంబ్లీ ఇన్‌చార్జ్ పి.వి.కృష్ణారావుల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిళ్లేందుకు బస్సులు, లారీలు, కార్లు ఏర్పాటు చేశారు. సుమారు ఏడు వేల మంది మూడు పార్టీల కార్యకర్తలు ప్రజాగళానికి తరలివెళ్లినట్లు తెలుస్తోంది. ఆయా కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు.

గిద్దలూరు : చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి బీజేపీ శ్రేణులు పలు వాహనాలలో తరలివెళ్లాయి. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎం.బ్రహ్మేశ్వరప్రసాద్, కోకన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జే.వీ.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బీవీ.రామాంజనేయులు, బీజేపీ నాయకులు ఉదయ్‌శంకర్, ముప్పూరి శ్రీనివాసులు, ఎం.పుల్లయ్య, లు అనుచరులతో పలు వాహనాలలో సభకు తరలివెళ్ళారు.

మార్కాపురం రూరల్ : ఈ బస్సులను మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. మార్కాపురం నియోజవర్గం నుంచి సుమారు 80 బస్సులు లారీలలో కార్యకర్తలు సభకు తరలివెళ్లారు.

తర్లుపాడు : మండలంలోని తెలుగుదేశం-జనసేన-బీజేపీ కార్యకర్తలు చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం సదస్సును భారీగా తరలివెళ్లారు. లారీలు, కార్లలో ఎక్కువ మంది తరలివెళ్లారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పి.ఏసుదాసు, పి.గోపీనాథ్ చౌదరి, ఎన్.లక్ష్మయ్య, కాళంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, తిరుపతయ్య, అచ్చిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ప్రజగళం సదస్సుకు వెళ్లారు.

త్రిపురాంతకం : బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభకు టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో టీడీపీ మండల నాయకులు ఎం.వలరాజు, ఎం.శ్రీనివాస రెడ్డి అన్ని గ్రామాల టీడీపీ, జనసేన నాయకుల పర్యవేక్షణలో సుమారు 120 వాహనాలలో రెండు వేలమంది వరకూ తరలివెళ్లారు.

గిద్దలూరు టౌన్ : బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభకు 400 వాహనాలకు పైగా వీరందరికీ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అద్దంకి సమీపంలో భోజన సదుపాయాలను కల్పించారు. సుమారు 7వేల మందికి పైగా ప్రజాగళానికి వెళ్లినట్లు తెలుస్తుంది. టీడీపీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డిని ప్రకటించడంతో శ్రేణుల్లో ఉత్సాహంతో కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. బిజెపి, జనసేన నాయకులు కూడా పలు వాహ నాల్లో ప్రజాగళం కార్యక్రమానికి తరలివెళ్లారు. రానున్న ఎన్నికల్లో తామంతా టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

పెద్ద దోర్నాల, మార్చి17:టీడీపీ,జనసేన,బీజేపీ కూటమితో చిలకలూరిపేట వద్ద నిర్వహిస్తున్న ప్రజాగళానికి మండల స్థాయి నాయకులు ఆదివారం తరలివెళ్లారు. టీడీపీ మండల కన్వీనర్ ఏర్వ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో షేక్ మాబు,దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, ఎలకపాటి చంచయ్య, షేక్ ఇస్మాయిల్, భాష, కే సుబ్బారెడ్డి, షేక్ మంజూర్ భాష, కే రాజేంద్ర, కటికల శ్రీనివాసులు, బీజేపీ అధ్యక్షులు ఎస్ గండి వీరా రెడ్డి ఆధ్వర్యంలో అల్లూరి రెడ్డి, శ్రీను, కాశీరాం నాయక్, జనసేన అధ్యక్షులు మురళి ఆధ్వర్యంలో గుర్రాల ప్రసాద్, మల్లికార్జున తరలివెళ్లారు.

తర్లుపాడు : మండలంలోని తెలుగుదేశం- జనసేన-బీజేపీ కార్యకర్తలు చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం సదస్సును భారీ స్థాయిలో తరలివెళ్లారు. లారీలు, కార్లలో ఎక్కువ మంది తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి ఆధ్వర్యం లో మాజీ ఎంపీపీ పి.ఏసుదాసు, పి.గోపీనాథ్ చౌదరి, ఎన్.లక్ష్మయ్య, కాళంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, తిరుపతయ్య, అచ్చి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ప్రజాగళం సదస్సుకు వెళ్లారు.

పొదిలి : బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభకు మండలం నుంచి టీడీపీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి నిర్వహిస్తోంది. మొదటి సభకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా వెళ్లారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనీల్, పెద్దబాబు, చినబాబు, మండలాధ్యక్షుడు మీగడ ఓబులరెడ్డి, పట్టణాధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, సామంతపూడి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వెళ్లారు.





సభకు తరలివెళుతున్న బీజేపీ నాయకులు, త్రిపురాంతకం, గిద్దలూరు, పొదిలి నుంచి బొప్పూడికి తరలివెళుతున్న కేడర్

ప్రజాగళానికి కదిలిన కూటమి

- వైసీపీ పతనం ఖాయం
- టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర
- వాహనాలను జెండా ఊపి ప్రారంభం
- వేలాదిగా తరలిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు
- కిక్కిరిసిన కనిగిరి

కనిగిరి, మార్చి 17: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం.. వైసీపీ పతనం ఖాయమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసిహారెడ్డి అన్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజాగళం సభకు డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో ఆదివారం చిలకలూరిపేటకు వేలాదిమంది ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఆ వాహనాలకు డాక్టర్ ఉగ్ర జెండా ఊపి ప్రారంభించారు. ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి ఇక లభించనుందన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డి పార్టీ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. ప్రజాగళం సభతో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందన్నారు. నవరత్నాల పథకాలతో పేదలను వంచించి నవ మోసాలతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. అన్ని ధరలు, పన్నులతో ప్రజలను బాదేశారన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే వైసీపీ నాయకులను ప్రజలు నిలదీసే రోజులు వచ్చాయన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం, మా బతుకులు బాగుపడతాయని నమ్మిన జనం కూటమికి 175 స్థానాలను కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాక్షక పాలన నుంచి విముక్తి లభించిందనడానికి ప్రజాగళం సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న జనమే నిదర్శనని ఉగ్ర అన్నారు.

కనిగిరి నియోజకవర్గంలోని ఆరుమండలాల నుంచి పెద్దఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, నాయకుల, కార్యకర్తలు, అభిమానులు సభకు తరలివెళ్లారు. వారందరికీ ఉగ్ర భోజన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో వారంతా దాదాపు 300 ప్రత్యేక బస్సులు, 250 కారులు, 200 బైకులుపై 10వేలకు పైగా వెళ్లారు.

జేజేలతో హోరెత్తిన పురవీధులు

జైజై ఉగ్ర నినాదాలతో కనిగిరి పురవీధులు హోరెత్తాయి. హనుమంతుని పాడు రోడ్డులోని శ్రీరంగాపురం గ్రామం వద్ద నుంచి, కనిగిరి చెక్‌పోస్టు నుంచి వాహనాలు మూడు కిలోమీటర్ల వరకు బస్సులు, కార్లు, మోటర్ బైక్‌లు నిలిచిపోగా ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ పునరుద్ధరించడంలో పోలీసులు చేతులేత్తేశారు. వాహనాల్లో వెళ్లేవారందరికీ ఉగ్ర పలుకరించారు. జాగ్రత్తగా తిరిగి రావాలని సూచించారు.

పామూరు : ప్రజాగళం సభకు పామూరు, సీఎస్‌పురం మండలాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అశేష సంఖ్యలో తరలివెళ్లారు. పామూరు నుంచి సుమారుగా 52, సీఎస్‌పేరం నుంచి 65 ప్రత్యేక వాహనాలు వెళ్లాయి. వెళ్లిన వారిలో టీడీపీ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జీ దశరథరామయ్య, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్‌బాబు, షేక్ ఖాజారహంతుల్లా, ప్రసాద్‌రెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, ఎం.రమణయ్య పువ్వాడి రామారావు, ఇర్రికోటిరెడ్డి, పందిటి హరీష్, జి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, పులి నాయబ, చిన హజరత్, మాచర్ల రహిమాన్, పత్తు మస్తాన్ తోపాటు, తెలుగు మహిళలు ఎం రమాదేవి, ఈశ్వరమ్మ, ఏ రమణమ్మ, నూర్‌బీ, జగదాబి రమణమ్మ, ఓరుగంటి సుబ్బమ్మ ఉన్నారు.


కనిగిరి నుంచి బస్సులో తరలివెళ్తున్న కార్యకర్తలు

దర్శి : ప్రజాగళం సభకు దర్శి నియోజకవర్గం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సుమారు 500 వాహనాల్లో నియోజకవర్గం నుంచి పదివేల మందికి పైగా వెళ్లినట్లు అంచనా. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్ అన్ని మండలాలకు వాహనాలను సమకూర్చారు. జనసేన, బీజేపీ నాయకులు కొన్ని వాహనాలను సొంతంగా ఏర్పాటు చేసుకొని వెళ్లారు. వాహనాల సముదాయాన్ని గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు జెండా ఊపి ప్రారంభించారు. దర్శి నియోజకవర్గ పరిశీలకుడు వీరబ్రహ్మం, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపీ ఇన్‌చార్జి మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి, జనసేన పార్టీ నాయకులు కుప్పాల పాపారావు, భూలక్ష్మి వెళ్లినవారిలో ఉన్నారు.

దొనకొండ : టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా చిలకలూరిపేట వద్ద ఆదివారం నిర్వహించిన ప్రజాగళం భారీ బహిరంగ సభకు మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన రెండు వర్గాల నాయకులు పోటాపోటీన భారీగా తరలివెళ్లారు. మండల టీడీపీ నాయకులు వీరపనేని వెంకన్నచౌదరి నేతృత్వంలో నాయకులు జడ్పీటీసీ సభ్యుడు మాజీ సభ్యులు పులిమి రమణాయాదవ్, కామేపల్లి చెంచయ్య, వేగినాటి అల్లూరయ్య దుగ్గెంపూడి కోటేశ్వరరావు, ఆదినారాయణ, తోటా కోటేశ్వరరావు, షేక్ సుభానీ, ఫణిదపు వీరాంజనేయులు, వైకే చౌదరి, సింగమనేని హనుమంతరావు, బత్తుల గాలయ్య మరికొందరు ఆధ్వర్యంలో 90 ప్రత్యేక వాహనాల్లో గ్రామాల నుంచి దొనకొండకు చేరి ర్యాలీగా తరలివెళ్లారు. టీడీపీ దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో నాయకులు వల్లపునేని వెంకటస్వామి, కొత్తం రఘునాథరెడ్డి, శృంగారపు నాగసుబ్బారెడ్డి, మన్నెం గాలెయ్య, విప్పర్ల లక్ష్మీరావు, కొమ్మతోటి సుబ్బారావు, యగ్గొని యల్లారెడ్డి, షేక్ తోహిద్, దుగ్గెంపూడి చెంచయ్య, మరికొందరి ఆధ్వర్యంలో స్కూల్ బస్సులతో పాటు దాదాపు 80 ప్రత్యేక వాహనాల్లో గ్రామాల నుంచి దొనకొండకు చేరి ర్యాలీగా తరలివెళ్లారు. మండలంలోని రెండు వర్గాలకు చెందిన టీడీపీ నాయకులు సభకు భారీగా తరలివెళ్లటం ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలచింది.


సభకు తరలివెళ్తున్న పామూరు శ్రేణులు

తాళ్లూరు : ప్రజాగళం సభకు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. టీడీపీ ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి ప్రత్యేక వాహనాల్లో శ్రేణులను తరలించారు. కార్యక్రమంలో మానం రమేష్‌బాబు, శాగం కొండారెడ్డి, సుబ్బయ్య, టీడీపీ నేతలు, షేక్ కాలేషావలి, జి.వేణుబాబు, ఐ.శ్రీనివాసరెడ్డి, రామకోటిరెడ్డి, నాగేశ్వరరా వు, షేక్ కాశింసైదా, వెంకట్రావు, విద్యాసాగర్, ఆదినారాయణరెడ్డి, రమేష్, సూరిబాబు, శీనివాసరెడ్డి, పరిశుద్ధరావు, ఎఫ్రాయిమ్, మీరా మొహిద్దీన్, వీరనాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జనసేన నేత ప్రసాద్, బీజేపీ నేత కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముండ్లమూరు : ప్రజాగళం సభకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో రెండు వందల వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మందలపు వెంకటరావు, వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, కూరపాటి శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు గజ్జల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నీడమానూరి శ్రీనివాసరావు, మాలెంపాటి మల్లికార్జునరావు, మానం నరసింహారావు, భీమనేని నాసరయ్య, నాగండ్ల రమణ, కూరపాటి నారాయణ స్వామి, ఇందూరి పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ కోడెల మస్తాన్‌రావు ఉన్నారు. కాగా పోలవరం వద్ద నియోజక వర్గ ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో 30వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కురిచేడు : ప్రజాగళం సభకు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు 30 వాహనాల్లో తరలివెళ్లారు. కొండ అవతల గ్రామాల నుంచి కార్యకర్తలు వచ్చేలా పార్టీ సీనియర్ కార్యకర్త గొట్టిపాటి వెంకటేశ్వర్లు, మండల కేంద్రంలో మొఘల్ మస్తాన్ వలి, మరో వైపు కాట్రాజు నాగరాజు చేసిన కృషి ఫలించింది. మండల కన్వీనర్ నెమిలయ్య అందరినీ సమన్వయం చేసుకుంటూ పెద్దసంఖ్యలో తరలించారు.


దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు నుంచి ప్రత్యేక వాహనాల్లో ప్రజాగళం సభకు తరలివెళ్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

నడిరోడ్డుపై నిలిచిన వాహనాలు

మూడు గంటలకు పైగా ట్రాఫిక్ జాం .. పట్టించుకోని పోలీసులు


నిలిచిపోయిన ట్రాఫిక్

ముండ్లమూరు, మార్చి 17 : పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రజాగళం సభకు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు వెళ్తుండగా పోలవరం సమీపంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో మూడు గంటలకు పైగా వాహనాలు నిలిచి పోయాయి. దర్శి వైపు నుంచి వచ్చే వాహనాలు సభా వేదికకు వెళ్లేందుకు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. పోలవరం నుంచి వేంపాడు వరకు వేల సంఖ్యలో వాహనాలు నిలిచి పోయాయి. మరి కొంత మంది ఐతే మీటింగ్‌కు వెళ్ళకుండానే వెనక్కి తిరిగి వెళ్లి పోవటం కన్పించింది.

రోడ్డు ప్రమాదంలో 40మందికి గాయాలు

- వాహనం బోల్తా
- స్వల్పగాయాలతో బయటపడిన బొద్దికూరపాడువాసులు


గాయపడిన ఏపీటీఎఫ్ నేత

తాళ్లూరు, మార్చి 17 : రోడ్డు ప్రమదంలో 40 మంది గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. మండలంలోని బొద్దికూరపాడు గ్రామస్తులు మొక్కుబడి తీర్చుకునేందుకు ప్రత్యేక వాహనంలో బయలుదేరగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దాదాపు 40 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే బొద్దికూరపాడు గ్రామానికి చెందిన ఏపీటీఎఫ్ నేత పోలంరెడ్డి సుబ్బారెడ్డి కుటుంబీకులు తమ బంధువుల కుమార్తె పుట్టెంట్రుకల వేడుకల కార్యక్రమానికి కోటప్పకొండ పుణ్యక్షేత్రానికి ఉదయం బయలుదేరారు. అద్దంకి సమీపాన గల తిమ్మాయపాలెంకు వద్దకు చేరుకోగానే వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. వాహనంలో ఏర్పడిన సాంకేతిక లోపం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. వాహనం బోల్తా పడడంతో పోలంరెడ్డి సుబ్బారెడ్డి, పద్మావతి, రాజశేఖర్‌రెడ్డి, సంధ్య, రామకోటిరెడ్డితోపాటు 40మంది ఒకరిపై ఒకరు పడడంతో తలకు, చేతులకు, కాళ్లకు స్వల్పగాయాలయ్యాయి. వారందరినీ 108 వాహనంలో అద్దంకి, ఒంగోలు ఆసుపత్రులకు తరలించారు. బొద్దికూరపాడు గ్రామస్థులు ప్రమాద వార్త తెలుసుకొని ఆందోళన చెందారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తనిఖీ

పామూరు, (సీఎస్‌పురం) మార్చి 17 : మండలంలోని అరివేముల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆయుర్వేద శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను, ఆయుష్మాన్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆమె పరిశీలించా రు. ప్రతిరోజూ 50 మంది వరకూ ఆయుర్వేద సేవలు పొందుతున్నట్లు డాక్టర్ గద్దె ఏడుకొండలు తెలిపారు. వైద్యశాలలో పెంచుతున్న ఆయుర్వేద మొక్కలు, వాటికి బోర్డులను ఏర్పాటు చేసి ఉండడం చూసిన ఆర్‌డీడీ డాక్టర్ గద్దెను అభినందించారు. అనంతరం డీజీపేట, పామూరు మండలంలోని కం భాలదిన్నె ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను పరిశీలించారు. కంభాలదిన్నె వైద్యశాలలో సి బ్బంది లేకపోవడంతో తలుపులు తీయలేదు. అరకొరగా సేవలందుతున్నాయని పలువురు రోగులు ఆర్డీడీ దృష్టికి తీసుకురాగా, సిబ్బంది నియామకానికి కృషి చేస్తామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ

పామూరు, (సీఎస్‌పురం), మార్చి 17 : మండలంలోని పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహా నివేదన కార్యక్రమాలను అర్చకులు వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి వారి మూల విగ్రహ మూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు గావించారు. అనంతరం గోవులకు శాస్త్రోక్తంగా అర్చకులు గో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేళతతాళాల నడుమ మహానైవేద్యాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పింగళిని స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిత్యఅన్నదాన కార్యక్రమానికి పలువురు భక్తులు విరాళాలను అందజేశారు.

ప్రజాగళం.. ప్రభంజనం


తొడగొడుతున్న యువతి..


పల్నాడు జిల్లా బొప్పూడి ప్రజాగళం సభకు హాజరైన జనం


ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, మోదీ, పవన్



ప్రజాగళం సభకు వస్తున్న అమరావతి మహిళలు






ప్రజాగళం సభలో మూడు పార్టీల అభిమానులు

జనం జనం ప్రభంజనం.. బొప్పూడి ప్రజాగళం జనసంద్రమైంది. ఆదివారం భానుడు భగభగ మండిస్తున్నా తగ్గేదిలేదన్నట్లుగా తరలివచ్చిన అశేష జనం హర్షాతిరేకాలతో బొప్పూడి సభా ప్రాంగణం దద్దరిల్లింది. బొప్పూడికి ఇటు చిలకలూరిపేట, అటు మార్టూరు వరకు 16వ నెంబరు జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. యువకులు వృద్ధులు, మహిళలు పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారు కూటమి జెండాలు చేబూని బొప్పూడి వైపు కదలిరావడంతో జాతీయ రహదారిపై జన సునామీ ఆవిష్కృతమైంది. చలో బొప్పూడి అంటూ కార్యకర్తలు, నేతలు, అభిమానులు ప్రవాహంలా తరలిరావడంతో మధ్యాహ్నం మూడు గంటలకే సభా ప్రాంగణం మొత్తం జనంతో కిటకిటలాడింది. జనసునామీని చూసిన అధినేతలు ఆనందపరవశులయ్యారు. మోదీ అయితే చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. బొప్పూడి వేదికగా త్రిమూర్తులైన ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ, జనసేన అధి నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్నికల శంఖారావం పూరించారు. అభివృద్ధి లేక అప్పులు.. దోపిడీ దాష్టీకాలు.. ఒక అవినీతి అప్రజాస్వామిక పాలనను అంతం పలకాలని నేతలు పిలిపిచ్చారు. జెండాలు వేరైనా అజెండా ఒకటేనని.. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే కూటమికి ఓటేసి ఆశలు, ఆకాంక్షలు, సాకారం చేసుకోవాలని సందేశమిచ్చారు.

- చిలకలూరిపేట


ఉత్సాహంగా యువతులు..


బాబు,పవన్, పురంధేశ్వరి అభివాదం...


మోదీతో బాబు మాటామంతీ..


జానపదుల నృత్యాలు..


మహిళలు, కార్యకర్తల ఉత్సాహం..



ఆంధ్రజ్యోతి
బాపట్ల జిల్లా వార్తలు
5
సోమవారం 18 మార్చి 2024





అవినీతిలో మంత్రుల పోటీ




రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలి. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరిని మించి మరొకరు పోటీ పడుతు న్నారు. ఆంధ్ర రాష్ట్ర వికాసానికి చంద్ర బాబు, పవన్ కల్యా ణ్ చేసిన కృషిని, వారి పోరాటాన్ని గుర్తించాలి. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత మెండుగా ఉం దని.. మిమ్మల్ని చూస్తుంటే అర్థమ వు తోంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేం దుకే ఎన్నో సంస్థలు స్థాపించాం. ఏపీలో నీలి విప్లవా నికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారుకు ప్రజలు అధికారం ఇస్తే మహి ళలు, యువతకు కొత్త అవకాశాల సృష్టికి ప్ర ణాళికలు ఏర్పడతాయి.

ప్రజా సంక్షేమమే అజెండా



ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు జట్టు కట్టాయి. సంక్షేమం, అభివృద్ధి, ప్రజా స్వామ్య పరిరక్షణే కూట మి లక్ష్యం. జెండాలు వేరైనా.. అజెం డా ప్రజా సంక్షేమమే. రాష్ట్రం నిలబడాలి. మన బిడ్డలు వెలగాలి. రాష్ట్రాన్ని కాపాడు కోవాలి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలి. అందుకే ఈ పొత్తు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణ యిస్తుంది.

కూటమిదే పీఠం




రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాం. అభివృద్ధి లేక అప్పులతో నలిగిపోతున్న ప్రజలకు మోదీ రాక బలా న్నిచ్చింది. అమరా వతికి అండగా ఉంటానని చెప్పేందు కే ప్రధానమంత్రి వ చ్చారు. రాబోయే కా లంలో అమరావతి దేదీ ప్యమానంగా వెలగ బో తోం ది. అయోధ్యలో రామాలయం కట్టిన మోదీకి.. రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన రావణాసు రుడ్ని తీసేయడం కష్టం కాదు. ధర్మానిదే విజయం.. పొత్తుదే గెలుపు.. కూటమిదే పీఠం.

ప్రజాగళం



ప్రభంజనం

- అన్ని దారులూ బొప్పూడి వైపే
- ఉదయం నుంచే తరలివచ్చిన జనసందోహం
- లక్షలాదిగా కదిలివచ్చిన కూటమి శ్రేణులు, అభిమానులు
- ఐదు కిలోమీటర్ల మేర అటూ, ఇటూ నిలిచిపోయిన వాహనాలు
- మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రసంగాలతో హోరెత్తిన జనస్పందన





సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరి

జనం జనం ప్రభంజనం.. బొప్పూడి ప్రజాగళం జనసంద్రమైంది. ఆదివా రం భానుడు భగభగ మండిస్తున్నా తగ్గేదిలేదన్నట్లుగా తరలివచ్చిన అశేష జనం హర్షాతిరేకాలతో బొ ప్పూడి సభా ప్రాంగణం దద్దరిల్లిం ది. బొప్పూడికి ఇటు చిలకలూరి పేట, అటు మార్టూరు వరకు 16వ నెంబరు జాతీయ రహదారి జనం తో నిండిపోయింది. యువకులు వృద్ధులు, మహిళలు పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారు కూటమి జెండాలు చేబూని బొ ప్పూడి వైపు కదలిరావడంతో జాతీ య రహదారిపై జన సునామీ ఆవి ష్కృతమైంది. చలో బొప్పూడి అం టూ కార్యకర్తలు, నేతలు, అభిమా నులు ఒక ప్రవాహంలా తరలిరావ డంతో మధ్యాహ్నం మూడు గంట లకే సభా ప్రాంగణం మొత్తం జనంతో కిటకిటలాడింది. జన సునామీని చూసిన అధినేతలు ఆనందపరవశులయ్యారు. మోదీ అయితే చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. బొప్పూడి వేదిక గా త్రిమూర్తులైన ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్ని కల శంఖారావం పూరించారు. అభివృద్ధి లేక అప్పులు.. దోపిడీ దాష్టీకాలు.. అవినీతి అప్రజాస్వా మిక పాలనకు అంతం పలకాలని నేతలు పిలిపిచ్చారు. జెండాలు వేరైనా అజెండా ఒకటేనని.. అభి వృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే కూటమికి ఓటేసి ఆశలు, ఆకాంక్షలు, సాకా రం చేసుకోవాలని సందేశ మిచ్చారు. - చిలకలూరిపేట



కళాకారుల విన్యాసం



ట్రాక్టర్లపై సభకు తరలివెళుతున్న యువత



రాజధాని రైతుల జై అమరావతి నినాదం



మహిళామణుల కేరింతలు



- సభలో ప్రసంగిస్తున్న కృష్ణదేవరాయలు, పుల్లారావు, గాదె, సత్యకుమార్

చిలకలూరిపేట(నరసరావుపేట), మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఒక వైపు మండే ఎండ.. మరోవైపు జనసునామీ. సూర్యుడి భగభగలను ఖాతరు చేయకుండా జనం ఉప్పెనలా తరలివచ్చారు. పల్నాడు జిల్లా బొప్పూడి వద్ద ఆదివారం జరిగిన ప్రజాగళం సభ జన ప్రవాహంతో ప్రభంజనమైంది. లక్షలాదిగా తరలివచ్చిన జనంతో సభా ప్రాంగణం కిటకిటలాడిపోయింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఉదయం నుంచే జనం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. కూటమి కార్యకర్తలు, నేతలు, అభిమానులు ఒక ప్రవాహంలా తరలివచ్చారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలే కాకుండా సాధారణ ప్రజలు కూడా స్వచ్ఛందంగా కదలిరావడంతో సభా ప్రాంగణం జనసాగరాన్ని తలపించింది. బొప్పూడికి ఇటు చిలక లూరిపేట, అటు మార్టూరు వరకు జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. ట్రాఫిక్‌లో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవ డంతో కిలోమీటర్ల దూరం నడిచి మహిళలు, వృద్ధులు సైతం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. యువకులు వృద్ధులు, మహిళలు పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారు కూటమి జెండాలు చేబూని బొప్పూడి వైపు కదిలారు. మధ్యాహ్నానికి ప్రాంగణం కిక్కిరి సిపోయింది. ఆ తర్వాత వచ్చిన వారంతా జాతీయ రహదారిపై నిలిచిపోయారు. లక్షలాది మంది వాహనాల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. అంచనాలకు మించి జనం రావడంతో కూటమి నేతలు, శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొంది. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుంచి యువకులు వేలాది ద్విచక్ర వాహనాలతో ప్రద ర్శనగా చేరుకున్నారు. సభలో అధినేతల ప్రసంగించే సమయానికి ఇసుకే స్తే రాలనంతగా జనంతో కిటకిటలాడింది. బీజేపీతో టీడీపీ-జనసేన పొత్తు కుదిరాక నిర్వహించిన సభకు జనం పోటెత్తడంతో కూటమి శ్రేణుల్లో సరి కొత్త ఉత్సా హాన్ని నింపింది. మోదీ ప్రసంగం తర్వాత కూడా సభకు జన ప్రవాహం కొనసాగడం గమనార్హం. ట్రాఫిక్ స్తం భించిపోవడంతో ప్రాంగణానికి చేరకుండానే వెనుదిరిగాల్సి రావడంతో పలువురు అసంతృప్తి చెందారు. ట్రాఫిక్ క్రమ బద్ధీకరించడంలో పోలీసు శాఖ ఘోరంగా విఫలమైందని నేతలతో పాటు, ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఉద్దేశ పూర్వకంగానే పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించలేదన్న అను మానాలను నేతలు వ్యక్తం చేశారు. పోలీసుల నిర్వాకంతో సభా ప్రాంగణం వెలుపల సగానికిపైగా జనం నిలిచిపోవాల్సి వచ్చింది.

అపూర్వ స్పందన..

ప్రజాగళం సభకు అపూర్వ స్పందన వచ్చింది. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రసంగాలు ఆద్యంతం సభికులను ఆకట్టుకున్నాయి. జగన్ మోసాలను అధినేతలు ఎండగట్టిన తీరు.. జగన్‌పై చేసిన విమర్శలకు జనం నుంచి అనూహ్య స్పందన లభించింది. వారి ప్రతి మాటా తూటాలా పేలింది. రాష్ట్ర ప్రభుత్వం సాగించిన అరాచకాలు, అవినీతి, అక్రమాలపై అధినేతలు సూటిగా జనం ముందుంచారు. ఐదేళ్లలో జనానికి జరిగిన అన్యాయాన్ని పూసగుచ్చినట్లు వివరించారు. ప్రజ ల జీవన ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దెబ్బతిన్నాయో సమగ్రంగా వివరించారు. సైకో జగన్‌ను ఇంటికి సాగనం పడానికి సిద్ధమా అని నేతలు ప్రశ్నిం చగా రెడీ అంటూ సభకు వచ్చిన లక్షలా దిగా జనం నినాదాలతో హోరె త్తించారు.



పోలీసుల ఆంక్షలతో పొలాల్లో నుంచి సభకు తరలి వెళుతున్న ప్రజలు



తొక్కిసలాటలో గాయపడ్డ కార్యకర్తకు కట్టుకడుతున్న వైనం



సామాన్యుడి మాట ప్రభుత్వంపై వ్యతిరేకతను ఇలా వ్యక్తం చేస్తూ..



తొడకొడుతున్న మహిళాభిమాని



- విజిలేస్తూ... ఉత్సాహం



స్కూటర్లపై ఉమ్మడి పార్టీల జెండాలతో కార్యకర్తలు


తొడగొడుతున్న యువతి..


పల్నాడు జిల్లా బొప్పూడి ప్రజాగళం సభకు హాజరైన జనం


ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, మోదీ, పవన్


ప్రజాగళం సభకు వస్తున్న అమరావతి మహిళలు






ప్రజాగళం సభలో మూడు పార్టీల అభిమానులు

ప్రజాగళం.. ప్రభంజనం

జనం జనం ప్రభంజనం.. బొప్పూడి ప్రజాగళం జనసంద్రమైంది. ఆదివారం భానుడు భగభగ మండిస్తున్నా తగ్గేదిలేదన్నట్లుగా తరలివచ్చిన అశేష జనం హర్షాతిరేకాలతో బొప్పూడి సభా ప్రాంగణం దద్దరిల్లింది. బొప్పూడికి ఇటు చిలకలూరిపేట, అటు మార్టూరు వరకు 16వ నెంబరు జాతీయ రహదారి జనంతో నిండిపోయింది. యువకులు వృద్ధులు, మహిళలు పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారు కూటమి జెండాలు చేబూని బొప్పూడి వైపు కదలిరావడంతో జాతీయ రహదారిపై జన సునామీ ఆవిష్కృతమైంది. చలో బొప్పూడి అంటూ కార్యకర్తలు, నేతలు, అభిమానులు ఒక ప్రవాహంలా తరలిరావడంతో మధ్యాహ్నం మూడు గంటలకే సభా ప్రాంగణం మొత్తం జనంతో కిటకిటలాడింది. జనసునామీని చూసిన అధినేతలు ఆనందపరవశులయ్యారు. మోదీ అయితే చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. బొప్పూడి వేదికగా త్రిమూర్తులైన ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ, జనసేన అధి నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఎన్నికల శంఖారావం పూరించారు. అభివృద్ధి లేక అప్పులు.. దోపిడీ దాష్టీకాలు.. అవినీతి అప్రజాస్వామిక పాలనను అంతం పలకాలని నేతలు పిలిపిచ్చారు. జెండాలు వేరైనా అజెండా ఒకటేనని.. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే కూటమికి ఓటేసి ఆశలు, ఆకాంక్షలు, సాకారం చేసుకోవాలని సందేశమిచ్చారు.

- చిలకలూరిపేట


ఉత్సాహంగా యువతులు..


బాబు,పవన్, పురంధేశ్వరి అభివాదం...


మోదీతో బాబు మాటామంతీ..




జానపదుల నృత్యాలు..


మహిళలు, కార్యకర్తల ఉత్సాహం..



నేటి నుంచి పది పరీక్షలు

- హాజరుకానున్న 30,928 మంది విద్యార్థులు
- 170 కేంద్రాల ఏర్పాటు

ఒంగోలు (విద్య), మార్చి 17 : జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభవుతున్నాయి. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. 30,928 మంది విద్యార్థులు హాజరుకానుండగా, వారి కోసం 170 కేంద్రాలను ఏర్పాటు చేశారు పరీక్షలు ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరగనున్నాయి. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని నేరుగా హాజరయ్యేందుకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హాల్ టికెట్‌పై ప్రధానోపాధ్యాయుడి సంతకం కోసం ఒత్తిడి చేయకుండా విద్యార్థులను డౌన్‌లోడ్ హాల్ టిక్కెట్లతో అనుమతించాలని ఆ ఉత్తర్వుల్లో పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లను ఆయన ఆదేశించారు. ఇదిలా ఉండగా పరీక్షలకు గతంలో ఎన్నడూ లేని విధంగా క్యూ ఆర్ కోడ్ కలిగి ఉన్న ప్రశ్నపత్రాలను ఉపయోగిస్తున్నారు. దీని వలన ప్రశ్నపత్రాలు లీకైతే అవి ఏ జిల్లా, ఏ పరీక్షా కేంద్రం, ఏపరీక్షా హాలు, ఏ విద్యార్థి నుంచి బయటకు వచ్చిందని వెంటనే తెలుసుకునే అవకాశం ఏర్పడింది.

పరీక్షా కేంద్రాలున్న స్కూళ్లలో ఒంటిపూట బడులు

పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పరీక్ష కేంద్రాలు ఉన్న స్కూళ్లకు పరీక్షలు జరిగే రోజుల్లో సెలవు దినంగా ప్రకటించారు. తాజాగా మధ్యాహ్నం సెషన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఆ ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 6నుంచి 9 విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తారు. ఉదయం రెగ్యులర్, మధ్యాహ్నం ఓపెన్ స్కూల్ పరీక్షలు జరిగే పాఠశాలలకు మాత్రం పరీక్షలు జరిగినన్ని రోజులు సెలవు దినాలుగా ప్రకటించారు.

నేటి నుంచి ఇంటర్ మూల్యాంకనం

- విధులకు నియమితులైన వారు గైర్హాజరైతే కఠిన చర్యలు
- ఆర్‌ఐవో సైమన్‌విక్టర్

ఒంగోలు (విద్య), మార్చి 17 : ఇంటర్మీడియేట్ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి స్థానిక ఏకేవీకే జూనియర్ కళాశాలలో ప్రారంభమవుతుందని బోర్డు ఆర్‌ఐవో ఎ.సైమన్‌విక్టర్ తెలిపారు. మూల్యాంకన విధులకు ఇంటర్మీడియేట్ విద్యా మండలి ఉత్తర్వులు పొందిన వారు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. మూల్యాంకనం నాలుగు విడతలుగా జరుగుతుందన్నారు. ఈనెల 18నుంచి తెలుగు, ఆంగ్లం, హిందీ, గణితం, పౌరశాస్త్రం సబ్జెక్టులు, 22 నుంచి భౌతిక శాస్త్రం, అర్థశాస్త్రం, 26నుంచి కెమిస్ట్రీ, హిస్టరీ, 28నుంచి బోటనీ, జువాలజీ కామర్స్ సబ్జెక్టుల మూల్యాంకనం జరుగుతుందన్నారు. అధ్యాపకులు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, ఒక్కొక్కరికి రూ.25వేల అపరాధ రుసుం విధిస్తామన్నారు. కళాశాల జ్ఞానభూమి పోర్టర్ లాగిన్‌ను నిలిపివేస్తామని హెచ్చరించారు. ప్రిన్సిపాళ్లు బోర్డు లాగిన్ నుంచి స్పాట్ వాల్యుయేషన్ ఉత్తర్వులను డౌన్‌లోడ్ చేసుకొని అధ్యాపకులందరినీ మూల్యాంకన విధులకు పంపించాలని కోరారు.

దండులా కదిలెళ్లారు!

- ప్రజాగళంకు అనూహ్య స్పందన
- ఉమ్మడి జిల్లా నుంచి భారీగా వెళ్లిన కూటమి శ్రేణులు, సాధారణ ప్రజలు
- స్వచ్ఛందంగా తరలిన తెలుగు తమ్ముళ్లు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి బీజేపీతో ఎన్నికల అవగాహన కుదుర్చుకుని ఎన్‌డీఏలో చేరిన తరువాత మూడు పార్టీల ఆధ్వర్యంలో తొలిసభను జిల్లా సమీపంలోని బొప్పూడి వద్ద నిర్వహించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆప్రాంతం జిల్లాకు సమీపం కావడంతో భారీ జనసమీకరణ బాధ్యతలను మూడు పార్టీల నాయకత్వం జిల్లా నాయకులపై మోపింది. దీనికితోడు ఎక్కడికక్కడ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న టీడీపీ అభ్యర్థులు జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై జనసమీకరణలో వారిని భాగస్వాములను చేశారు. దీంతో అన్ని ప్రాంతాల నుంచి మూడు పార్టీల శ్రేణులు సభకు తరలివెళ్లడం కనిపించింది. ఈవిషయంలో ప్రధాన పాత్ర తెలుగుదేశం పార్టీ పోషించగా కొన్ని నియోజకవర్గాల నుంచి జనసేన వారు కనిపించారు. బీజేపీ నాయకుల్లో ముఖ్యులే సభకు తరలివెళ్లడం కనిపించింది. అందిన సమాచారం మేరకు సభ జరిగిన ప్రాంతానికి మరింత చేరువలో ఉన్న పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు తరలివెళ్లారు. ఆతరువాత ఉమ్మడి జిల్లాలోని తూర్పుప్రాంతంలో ఉన్న ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి, కందుకూరు, దర్శి నియోజకవర్గాల నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రజాగళంకు టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు కదిలి వెళ్లడం కనిపించింది. అందులో ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 10వేల నుంచి 15వేల మంది వరకూ ఉన్నారు. ఆతరువాత పశ్చిమప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లారు. దూరప్రాంతంలో ఉన్న గిద్దలూరు, మార్కాపురంనకు సంబంధించి కూటమి నుంచి 5వేల మందికిపైన బయల్దేరి వెళ్లారు.

డబ్బులు ఇవ్వలేదు... లిక్కరు లేదు

జనసమీకరణలో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారే తప్ప ఎక్కడా సభకు వచ్చిన వారికి డబ్బులు ఇచ్చినట్లు కానీ, లిక్కరు సరఫరా చేసినట్లు కానీ కనిపించ లేదు. అయితే ప్రతి నియోజకవర్గం నుంచి టీడీపీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు సొంత వాహనాల్లోనే సభకు తరలారు. దీంతో టీడీపీ నాయకులు ఆశించిన దానికన్నా సభకు ఎక్కువ మంది హాజరవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. అయితే జిల్లాలోని పశ్చిమప్రాంత నాయకులు సుదూర ప్రాంతం కావడంతో ఆయా గ్రామాల వారికి భోజన ఏర్పాట్లు చేసుకోవడం కనిపించింది.


వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న డాక్టర్ ఉగ్ర

సభా ప్రాంగణంలోకి వెళ్లలేకపోయిన కొంతమంది శ్రేణులు

ట్రాఫిక్ ఆంక్షలు, అప్పటికే సభా ప్రాంగణానికి వెళ్లే ప్రాంతాలన్నీ ట్రాఫిక్ సమస్యలో చిక్కుకోవడంతో జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి వెళ్లిన టీడీపీ శ్రేణులు, ప్ర జలు సభాస్థలికి చేరుకోలేకపోయారు. మార్టూరు, బొ ప్పూడి ప్రాంతాల్లోనే వీరి వా హనాలు ఆగిపోయాయి. బొప్పూడి దారి కిటకిటలాడడంతో నడిచి వెళ్లే వారు సైతం ఇబ్బంది పడ్డారు.


విమానాల ల్యాండింగ్‌కు సిద్ధంచేసిన రన్‌వే

నేడు అత్యవసర రన్‌వే ప్రారంభం

- దానిపై దిగనున్న విమానాలు
- ఏర్పాట్లు చేసిన ఎయిర్‌ఫోర్స్, హైవే అధికారులు
- 500 మందితో బందోబస్తు

మేదరమెట్ల , మార్చి 17 : కొరిశపాడు-రేణంగివరం మధ్య జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన అత్యవసర రన్‌వేపై సోమవారం వి మానాలు దిగనున్నాయి. అందుకు ఎయిర్‌ఫోర్స్, హైవే అధికారులు ఏర్పాట్లు చేశారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై 13 అత్యవసర రన్‌వేలను నిర్మించారు. అందులో భాగంగా బాపట్ల జిల్లా కొరిశపాడు-రేణంగివరం మధ్య 4.1 కిలోమీటర్లు పొడవున రూ.79 కోట్లతో అత్యవసర రన్‌వేను ఏర్పాటు చేశారు. తుఫాన్‌లు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు, యుద్ధం వంటి అత్యవసర సమయాల్లో జాతీయ రహదారులపై విమానాలను అత్యవసరంగా ల్యాండింగ్ చేసేందుకు ఈ రన్‌వేలను నిర్మించారు. వీటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభమయ్యాయి. సోమవారం కొరిశపాడు-రేణంగివరం మధ్య రన్‌వే ప్రారంభంకానుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇక్కడ విమానాలు దిగుతాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. అందుకు సంబంధించి జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌లను తొలగించడంతోపాటు రన్‌వేకి రెండు వైపులా ఎటువంటి ఆటంకాలు లేకుండా శుభ్రం చేశారు. రన్‌వే ఉన్న 4.1 కిలోమీటర్ పొడవున రెండు వైపులా విమానాలు దిగే సమయంలో ప్రజలు, పశువులు రోడ్డు మీదకు రాకుండా భారీ గేట్లు ఏర్పాటు చేశారు. విమానాలు దిగడానికి అవసరమైన మొబైల్ రాడార్ వాహనం, మొబైల్ సిగ్నల్ వాహనంతోపాటు అగ్నిమాపక యంత్రం వంటివి ఉంచారు. జాతీయరహదారికి పడమరవైపున అధికారులు, అతిథులు కూర్చోవడానికి ఏర్పాట్లు చేశారు. ఎయిర్‌ఫోర్స్, హైవే అధికారులు ఇక్కడే మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 500 మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.


నంది అవార్డ్‌ను అందుకుంటున్న అంజయ్య

అంజయ్యకు నంది అవార్డు

వలేటివారిపాలెం, మార్చి 17 : వలేటివారిపాలెంకు చెందిన రంగస్థల కళాకారుడు కుంబాల అంజయ్యకు నంది అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ సొసైటీ సంస్థ అధినేత సాయి ఆదివారం హైదరాబాద్‌లో అంజయ్యను ఘనంగా సత్కరించి 2024 నంది అవార్డు అందజేశారు. అంజయ్య 1985 నుంచి 1995 వరకు పౌరాణిక నాటకాలైన సత్యహరిశ్చంద్ర, చింతామణి, బాలనాగమ్మ తదితర నాటకాలలో విభిన్న పాత్రలలో నటించారు. ఆ నాటకాలను మెచ్చి శ్రీ విఘ్నేశ్వర సంస్థ ప్రతినిధులు 2024 నంది అవార్డుకు ఎంపిక చేసి అవార్డు అందజేసినట్లు అవార్డు గ్రహీత అంజయ్య తెలిపారు. అవార్డు అందజేసిన వారిలో సినీనటుడు బాబూమోహన్, సంస్థ చైర్మన్ శ్రీధర్ నాని, డైరెక్టర్ వీరలక్ష్మి తదితరులు ఉన్నారు.

కందుకూరులో ముసుగు దొంగల బీభత్సం

కందుకూరు, మార్చి 17: కందుకూరు పట్టణంలో ముసుగుదొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసులు, బాధితుల కథనం మేరకు.. పట్టణ నడిబొడ్డున కనిగిరి రోడ్డులో రిలయన్స్ స్మార్ట్ పక్కనే వ్యాపారి కనమర్లపూడి శివరామకృష్ణ నివాసం ఉంటున్నారు. శనివారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఇంట్లోని కుటుంబ సభ్యులు ఉక్కపోతకు తలుపులు తీసి బయటకు వచ్చారు. అదే సమయంలో ముసుగులు వేసుకున్న ముగ్గురు దుండగులు మొదటి అంతస్తులో ఉన్న ఇంట్లోకి ప్రవేశించారు. ఒక వ్యక్తి ఇంటి కిందనే ఉండిపోయాడు. వారిని గుర్తించిన శివరామకృష్ణ, అతని భార్య, పిల్లలు ప్రతిఘటించడంతో వారిపై దాడి చేసి తీవ్రంగా కొట్టడమే గాక మారణాయుధాలు చూపించి బెదిరించారు. దీంతో గాయపడిన బాధిత కుటుంబీకులు భయభ్రాంతులకు గురై మిన్నకుండిపోగా ఇంట్లో నగదు, బంగారం కోసం కప్‌బోర్డులు, బీరువాలు తెరిపించి వెదుకులాడారు. అయితే వారు ఆశించినట్లు పెద్దగా నగదు, బంగారం లభ్యం కాకపోవటంతో పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆదివారం కందుకూరు డీఎస్పీ, సీఐలు దోపిడీ జరిగిన ఇంటిని పరిశీలించి బాధితులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నిదారులూ బొప్పూడివైపే..

- ప్రజాగళం సభకు పర్చూరు, అద్దంకి నుంచి భారీగా తరలివెళ్లిన ప్రజలు
- వేదిక దగ్గర కావడంతో సొంత వాహనాల్లోనే పయనం

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ప్రజాగళం బహిరంగ సభకు పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల నుంచి ఎన్‌డీఏ కూటమి శ్రేణులతోపాటు సామాన్య ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చీరాల నియోజకవర్గం నుంచి భారీగానే వచ్చినప్పటికీ పర్చూరు, అద్దంకిల నుంచి సాధారణ ప్రజానీకం స్వచ్ఛందంగా తరలిరావడం కనిపించింది. టీడీపీ, జనసేనలు బీజేపీతో ఎన్నికల అవగాహనకు వచ్చి ఎన్డీయేలో చేరిన తర్వాత ఆ కూటమి మిత్రులంతా ఆదివారం ప్రజాగళం పేరుతో చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద సభను నిర్వహించారు. ప్రధాని మోదీ కూడా హాజరుకావడంతో సభకు ప్రత్యేక ఆకర్షణ వచ్చింది. సభ జరిగిన ప్రాంతం చిలకలూరిపేట నియోజకవర్గం అయినప్పటికీ అది పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలకు బాగా చేరువలో ఉంది. సభ నిర్వహణ బాధ్యతల్లోనూ ఆ రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్‌లకు ప్రాధాన్యం ఇచ్చారు. సమీప నియోజకవర్గాలు కావడంతో ఎక్కువ సంఖ్యలో జనాన్ని సమీకరించాలని టీడీపీ అధినాయకత్వం టార్గెట్ కూడా ఇచ్చింది. తదనుగుణంగా ఇటు


మార్టూరు: గన్నవరం నుంచి ప్రజాగళంకు బయలుదేరిన తెలుగు మహిళలు

సాంబశివరావు, అటు రవికుమార్ కూడా నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను భారీగా కదిలించారు. నాయకులు ఏర్పాటుచేసిన వాహనాల్లో తరలివచ్చిన వారితోపాటు రెండు నియోజకవర్గాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా బొప్పూడి సభకు రావడం గమనార్హం. రెండు నియోజకవర్గాల నుంచి 70 వేల మందికిపైగా హాజరైనట్లు అంచనా. ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన వాహనాల ద్వారానే 45 వేల నుంచి 50 వేల మంది హాజరయ్యారు. అనేక గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకుని తరలివచ్చారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లతోపాటు బైక్‌లు, స్వల్ప సంఖ్యలో కారుల్లో తరలిరావడం కనిపించింది. రాష్ట్రేతర ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార రీత్యా స్థిరపడిన వారు ముందురోజు స్వగ్రామాలకు చేరుకొని సభకు రావడం కనిపించింది. పర్చూరు నియోజకవర్గంలో సభా ప్రాంగణానికి చేరువలో ఉన్న మార్టూరు, యద్దనపూడి.. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ, సంతమాగులూరు మండలాల నుంచి పరుగుపరుగున సభకు తరలివచ్చారంటే అతిశయోక్తికాదు. అద్దంకి నియోజకవర్గంలో కొత్తగా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గరటయ్య, ఆయన కుమారుడు కృష్ణచైతన్యతోపాటు వారి అనుచరులు ఆయా గ్రామాల నుంచి ఇప్పటికే టీడీపీలో ఉన్న శ్రేణులతో కలిసి సభకు వెళ్లడం విశేషం. చీరాల నియోజకవర్గం నుంచి భారీగానే తరలివచ్చారు. టీడీపీ ఇన్‌చార్జి కొండయ్య ఏర్పాటుచేసిన వాహనాలకుతోడు గ్రామాల నుంచి స్వచ్ఛందంగా బస్‌లు ఏర్పాటు చేసుకుని మరీ ప్రజలు తరలిరావడం చర్చనీయాంశమైంది.

మోటారుసైకిళ్లపై ర్యాలీగా వెళ్లిన శ్రేణులు

అద్దంకి, మార్చి 17: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభకు అద్దంకి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సులతో పాటు పలు ప్రయివేట్


మార్టూరు: యద్దనపూడిలోని పార్టీ కార్యాలయం నుంచి ద్విచక్రవాహనాలపై ర్యాలీగా తరలిన కార్యకర్తలు

వాహనాలలో పెద్ద ఎత్తున ఆయా పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సభ అద్దంకి నియోజకర్గానికి అత్యంత సమీపంలో ఉండటంతో బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు మండలాలతోపాటు అద్దంకి పట్టణంలోని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ద్విచక్ర వాహనాలపై వెళ్లారు. అద్దంకి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఉవ్వెత్తిన ఉప్పొంగిన ఉత్సాహంతో స్వచ్ఛందంగా తరలివెళ్లారు. అన్నివర్గాల ప్రజలు ఉత్సాహంగా ప్రజాగళం సభకు తరలివెళ్లారు.

అద్దంకి పట్టణంలోని 8వ వార్డు పరిధిలో శ్రీరామ్‌నగర్ ఎస్టీకాలనీ వాసులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజాగళం తరలివెళ్లారు. ఆయా గ్రామాల నేతలు సైతం ప్రత్యేక దృష్టి సారించటంతో అంచనాలకు మించి అద్దంకి నియోజకవర్గం నుండి ప్రజాగళం సభకు తరలివెళ్లారు. పశ్చిమ ప్రకాశంలోని పలు నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో వాహనాలలో ప్రజాగళం సభకు రావటంతో అద్దంకి పట్టణంలోని భవానిసెంటర్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పర్చూరు: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఆదివారం బొప్పూడిలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు విశేష స్పందన లభించింది. పర్చూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి పెద్దఎత్తున ఆయా పార్టీలశ్రేణులు తరలి వెళ్లారు. యువకులు, మహిళలు, వృద్ధులు సైతం సభకు తరలి వెళ్లటంతో కూటమిలో నూతన ఉత్సాహం నెలకొంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి ఆయా గ్రామాల నుంచి వచ్చిన వాహనాలతో ర్యాలీగా వెళ్లారు. పర్చూరు మండలం నుండి 102 కార్లు, 14 స్కూల్ బస్సులు, 16 ట్రాక్టర్లు, 500కు పైగా బైక్‌లు, 40 ఆటోలను ఏర్పాటుచేసుకొని వెళ్లారు. అలాగే కారంచేడు మండలం నుచి 60 కార్లు, 7 స్కూల్ బస్సులు, చినగంజాం నుంచి 24 ఆర్టీసీ బస్సులు, 60 కార్లు, ఇంకొల్లు నుంచి 26 స్కూల్ బస్సులు, 60 కార్లు, 20 ఆటోల్లో తరలివెళ్లారు. అలాగే, మార్టూ మండలం నుంచి 20 బస్సులు, 200కు పైగా కార్లు, 1500 బైక్‌లు, 30 టాక్టర్లు, యద్దనపూడి నుంచి 70 కార్లు, 1100 బైక్‌లు, 35 ట్రాక్టర్లతోపాటు, ఆటోల్లో తరలి వెళ్లారు.


మేదరమెట్ల: ప్రజాగళంకు భారీగా తరలివెళుతున్న టీడీపీ, జనసేన నేతలు

చినగంజాం: ప్రజాగళం సభకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో వెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో నాయకులు ఆసోది సుబ్బారెడ్డి, వడ్లమూడి వెంకయ్య, దండుప్రోలు తిరుపతిరావు, వాటుపల్లి ఏడుకొండలు, కోకి భాస్కరరెడ్డి, రాజు వెంకటేశ్వరరెడ్డి, రాయని ఆత్మారావు, మోటుమర్రి రామసుబ్బారావు, చేవూరి రమణమ్మ, నరహరి శ్రీనివాసరావు, టి.చిన్నా, కొక్కిలిగడ్డ విష్ణు, నాంచార్యులు, శేరు వెంకటేశ్వర్లు, నక్కల వీరరాఘవులు, చల్లా వెంకటరావు, యార్లగడ్డ లక్ష్మీ, కె.రామాంజనేయులు, కె.శ్యాంబాబు, జనసేన నాయకుల ఆధ్వర్యంలో బస్సులు, కార్లు, తదితర వాహనాల్లో భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు.

చీరాల: చిలకలూరిపేట సమీపంలో బొప్పుడి వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభకు చీరాల నియోజకవర్గం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు శ్రేణులు తరలి వెళ్లేందుకు వాహనాలు ఏర్పాటుచేశారు. సుమారు వంద వాహనాల్లో సభకు కూటమి శ్రేణులు తరలి వెళ్లారు. అంతకుముందు టీడీపీలో చేరిన మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు స్థానిక టీడీపీ కార్యాలయానికి వెళ్లారు. అందుబాటులో ఉన్న నాయకులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. తనకు సన్నిహితుడైన ప్రముఖ వైద్యులు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వరప్రసాద్ మృతి చెందగా, ఆయన అంతిమ యాత్రలో పాల్గొననున్న నేపథ్యంలో ప్రజాగళం సభకు వెళ్లలేకపోయినట్టు డాక్టర్ పాలేటి తెలిపారు.


అద్దంకి పట్టణంలోని శ్రీరామ్‌నగర్ ఎస్టీ కాలనీ నుండి ప్రజాగళం సభకు తరలివెళ్తున్న టీడీపీ శ్రేణులు

మార్టూరు: తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమి ఆదివారం సాయంత్రం బొప్పూడి వద్ద ఏర్పాటుచేసిన ప్రజాగళం సభకు మార్టూరు మండలం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్నిగ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలు గు మహిళలు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు. గ్రామాలలో యువకులు ద్విచక్రవాహనాల్లో భారీగా ర్యాలీగా సభకు వెళ్లారు. ఇసుకదర్శిలోని ఎమ్మె ల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం నుంచి ఒంగోలు వైపు బొల్లాపల్లి టోల్ ప్లాజా వరకు, గుంటూరు వైపు తాతపూడి సెంటరు వరకు జాతీయ రహదారిపై టీడీపీ, జనసేనకు చెందిన జండాలను ఏర్పాటు చేశారు. మార్టూరులో టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద నుంచి కార్యకర్తలు వాహనాలలో తరలివెళ్లారు. గ్రామాల నుంచివాహనాలతో పాటు దాదాపుగా ప్రతి గ్రామం నుండి వంద మందికి పైగా పార్టీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలతో బయలుదేరి వెళ్లారు. యద్దనపూడి పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు ద్విచక్రవాహనాలపై భారీగా వెళ్లారు. గన్నవరం నుంచి తెలుగు మహిళలు ఉత్సాహంగా ప్రజాగళానికి తరలివెళ్లారు.

ప్రజాగళానికి తరలివెళ్లడానికి ఆదివారం ఉదయం 11 గంటలకు ఇసుకదర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయానికి పార్టీ నాయకులు వచ్చా రు. ఎమ్మెల్యే సాంబశివరావు వారిని ఆహ్వానించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరి మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, చీరాల ఇన్‌చార్జ్ కొండయ్య, బనగానిపల్లె మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి తదితరులు క్యాంపు కా ర్యాలయానికి వచ్చారు. వారందరూ సాయంత్రం ప్రజాగళం సభకు తరలివెళ్లారు.

ఇంకొల్లు: బొప్పూడి వద్ద ఆదివారం జరిగిన ప్రజాగళం సభకు ఇంకొల్లు మండలం నుంచి ఆయా పార్టీల శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఇంకొల్లు, గంగవరం, భీమవరం, కొణికి, ఇడుపులపాడు, దుద్దుకూరు, నక్కలపాలెం, పావులూరు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 25 బస్సులు, 30 కార్లలో అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వెళ్లినట్లు నాయకులు తెలిపారు.

మేదరమెట్ల: బొప్పూడి వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు టీడీపీ, జనసేన నేతలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం శ్రేణులు పెద్దఎత్తున వెళ్లారు. మేదరమెట్లలో వందకుపైగా మోటరుసైకిళ్లతో ర్యాలీగా తరలివెళ్లారు.

పంగులూరు: బొప్పూడి వద్ద ఆదివారం జరిగిన ప్రజాగళం మహాసభకు పంగులూరు మండలం నుంచి వేలాదిగా టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పలు వాహనాలలో తరలివెళ్లారు. సుమారు వెయ్యికి పైగా ద్విచక్రవాహనాలపై టీడీపీ, జనసేనకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో ముప్పవరం నుండి 16వ నెంబరు జాతీయ రహదారిపై ర్యాలీగా బయలు దేరివెళ్లారు. మండలంలోని 21 గ్రామాల నుంచి 167 కార్లు, 25 ఆటోలతో పాటు 47 బస్సులు, ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలసంఖ్యలో సభకు వెళ్లారు.

విమానాల ల్యాండింగ్‌కు పటిష్ఠ బందోబస్తు

- ఎస్పీ వకుల్ జిందాల్

మేదరమెట్ల, మార్చి 17: కొరిశపాడు మండల పరిధిలో 16వ నంబరు జాతీయ రహదారిపై అత్యవసర పరిస్థితిలో విమానాలు దిగడానికి ఏర్పాటుచేసిన ఎమర్జన్సీ రన్‌వేలో నేడు విమానాలు దిగనున్నాయని ఎస్పీ వకుల్ జిందాల్ తెలి పారు. కొరిశపాడు - రేణింగవరం మధ్య 4.1 కిలోమీటర్ల పొడవున అత్యవసర ల్యాండింగ్ (ఎయిర్ స్ట్రిప్) ఉంది. ఆమేరకు రన్‌వే వద్ద పటిష్ఠ బందోబస్తు ఏ ర్పాటు చేశామన్నారు. సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒం టిగంట వరకు విమానాలు దిగుతాయని ఆయన అన్నారు. దీంతో జాతీయ రహదారిపైకి వచ్చే వాహనాలను అద్దంకి వైపు మళ్లిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వైపు వాహనాలు దారి మళ్లిస్తున్నామన్నా రు. గుంటూరు వైపు నుంచి ఒంగోలు నెల్లూరు చెన్నై వైపు వెళ్లే వాహనాలను రేణింగవరం జంక్షన్ నుంచి అద్దంకి పట్టణంలోని నామ్ హైవే మీదగా, మేదర మెట్ల వద్ద 16వ నంబరు జాతీయ రహదారిలో కలుపుతామన్నారు. అదే విధం గా ఒంగోలు వైపు నుంచి చిలకలూరిపేట, గుంటూరు, విజయవాడ వైపు వెళ్లే వాహనాలను మేదరమెట్ల నుంచి నామ్ హైవే మీదగా, అద్దంకి పట్టణం నుంచి రాణింగవరం జంక్షన్ వద్ద హైవేలో కలుపుతామన్నారు. ఒంగోలు వైపు నుంచి గుంటూరు వైపు వెళ్లే భారీ వాహనాలను మేదరమెట్ల వద్ద జాతీయ రహదారిపై హోల్డింగ్ పాయింట్‌లో నిలుపుదల చేస్తామన్నారు. గుంటూరు వైపు నుంచి ఒంగోలు చెన్నై వైపు వెళ్లే భారీ వాహనాలను మార్టూరు వద్ద జాతీయ రహ దారిపై ఉన్న హోల్డింగ్ పాయింట్‌లో నిలిపివేస్తున్నామన్నారు. వాహన డ్రైవర్లు, ఈ విషయాలను గమనించి పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు.

వైసీపీ నేతల భారీ హోర్డింగ్ కనిపించలేదా..

అద్దంకి, మార్చి 17: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత 24 గంటలలోపు ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకుల ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను తొలగించాలని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఎన్నికల కమిష న్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు జారీ చేశారు. అద్దంకి మున్సిపల్ అధికారులు ఆదివారం ఉదయం నుంచి పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న రాజకీయపార్టీల నాయకుల ఫ్లెక్సీల తొలగిం పునకు చర్యలు చేపట్టారు.


భవానిసెంటర్‌లో తొలగించకుండా ఉంచిన వైసీపీకి చెందిన భారీ హోర్డింగ్

అయితే, భవానిసెంటర్‌లో సీఎం జగన్మోహనరెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాణెం హనిమిరెడ్డిల ఫొటోలతో ఉన్న భారీ హోర్డింగ్‌ను మాత్రం ఆదివారం రాత్రి వరకు తొలగిం చలేదు. ఈ హోర్డింగ్‌ను చూసిన పలువురు వైసీపీ నాయకుల హోర్డింగ్‌లకు ఎన్నికల కోడ్ వర్తించదా అని వ్యాఖ్యానిస్తున్నారు.

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

అద్దంకిటౌన్, మార్చి 17: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమవుతున్నాయి. అద్దంకిలో ఏర్పాటుచేసిన ఆరు కేంద్రాల్లో 1098 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు ఎంఈవో1 డి.గంగాధర్, ఎంఈవో2 బూదాటి సుధాకరరావు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, సెల్‌ఫోన్‌లు , ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని సూచించారు.

అద్దంకిలో సెంటర్ ఏర్పాటుచేసిన చైతన్య స్కూల్ అంటే బంగ్లా రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కాదని, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల వెనుకవైపు ఉన్న చైతన్య స్కూల్ సి బ్యాచ్ బిల్డింగ్ అని అధికారులు పేర్కొన్నారు. శ్రీచైతన్య స్కూల్ కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థులు ఈమార్పు విషయాన్ని గమనించి సకాలంలో చేరుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ప్రముఖ వైద్యులు వెంకటేశ్వరప్రసాద్ మృతి

చీరాల, మార్చి 17: ప్రముఖ వైద్యులు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే బలరాం, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు, ఆత్మీయులు, బంధువులు, స్నేహితులు వెంకటేశ్వరప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


డాక్టర్ వెంకటేశ్వరప్రసాద్ మృతదేహనికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బలరాం తదితరులు

రెండు బైక్‌లు ఢీ.. ఒకరికి గాయాలు

మార్టూరు, మార్చి 17: రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటన ఆదివారం సాయం త్రం మార్టూరులోని సర్వీసురోడ్డులో చోటుచేసుకుంది. ఈప్రమాదంలో ఓ మోటారు సైక్లిస్టు పంగులూరు మండలం బూదవాడకు చెందిన సుబ్బారావుకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు.

బాచిన కుటుంబం చేరికతో టీడీపీలో మరింత పెరిగిన జోష్

- రెట్టింపయిన కేడర్ ఉత్సాహం

అద్దంకి, మార్చి 17: అద్దంకి నియోజకవర్గంతో సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉన్న బాచిన కుటుంబం టీడీపీలో చేరికతో మరింత జోష్ పెరిగింది. ఇప్పటికే అద్దంకి నియోజకవర్గంలో గొట్టిపాటి రవికుమార్‌కు వచ్చే ఎన్నికలలో భారీ మెజార్టీ ఖాయంగా టీడీపీ క్యాడర్ భావిస్తున్నారు. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడుగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్న గొట్టిపాటి రవికుమార్‌కు బాచిన కుటుంబం తోడుకావటంతో టీడీపీ క్యాడర్‌లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నాలుగున్నర సంవత్సరాలు ఉండి పార్టీకి జీవం పోసినప్పటికీ ఎన్నికలలో వైసీపీ తరఫున పోటీ చేసేందుకు కృష్ణచైతన్యకు అవకాశం ఇవ్వకపోవటంతో బాచిన అనుచరులు రగిలిపోయారు.

ఈనేపథ్యంలో శనివారం ఉండవల్లిలో చంద్రబాబునాయుడు సమక్షంలో బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్యలు టీడీపీలో చేరారు. బాచిన కుటుంబంతో పాటు వాళ్ళ వెన్నంటి ఉండే నియోజకవర్గంలోని పలు మండలాల నేతల తోపాటు గ్రామస్థాయి నేతలు కూడా టీడీపీలో చేరారు. దీంతో పలు కీలక గ్రామాలలో వైసీపీకి తీరని నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వైసీపీలో కీలకనేతలుగా ఉన్న చింతల పేరయ్య, చింతా రామారావు, యర్రం శ్రీనివాసరెడ్డి, సాధినేని మస్తాన్‌రావు, రావి శ్రీధర్, సందిరెడ్డి రమేష్, రాయని సుబ్బారావు, గోరంట్ల శివాజీ, కామేపల్లి హనుమంతరావుతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. దీంతో ఆయా గ్రామాలలో వైసీపీకి నాయకత్వ సమస్య ఏర్పడగా, ఆయా గ్రామాలలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చే అవకాశం ఉందని టీడీపీ శ్రేణులు, బాచిన వర్గీయులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో ఇప్పటివరకు చాటుమాటుగా ఉన్న పలువురు నేతలు టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో అద్దంకి నియోజకవర్గంలో టీడీపీ బలం రెట్టింపు కావటంతోపాటు భారీ మెజార్టీ ఖాయమని పలువురు అంచనా వేస్తున్నారు.


చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్న కృష్ణచైతన్య, గరటయ్య (ఫైల్)

రాజకీయ పార్టీల ఫ్లెక్సీల తొలగింపు

- ఎన్నికల నియమావళి నేపథ్యంలో నాయకుల విగ్రహాలకు ముసుగులు

చీరాల, మార్చి 17: ఎన్నికల నియమావళి నేపథ్యంలో పట్టణ పరిధిలో ఏర్పాటుచేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి ఆదే శాల మేరకు సిబ్బంది తొలగించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసు గులు తొడిగారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎలక్షన్ కమిషన్ నియమా లను తప్పకుండా పాటిస్తామని, అందుకు అందరూ సహకరించాలని మున్సిప ల్ అధికారులు తెలిపారు.


ముక్కోణపు పార్కు సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగు తొడిగిన మున్సిపల్ సిబ్బంది

ఇంకొల్లు: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఇంకొల్లు మండలంలోని గ్రామాలలో రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేశారు. ప్రధాన కూడళ్లలో ఉన్న నాయకుల ఫ్లెక్సీలను తొలగించారు. ఇంకొల్లులో ఎన్టీఆర్, వైఎస్ విగ్రహాలకు ముసుగులు తొడిగారు. గ్రామాలలో పంచాయతీ సిబ్బంది పార్టీల ఫ్లెక్సీలను తొలగించారు.

పర్చూరు: ఎన్నికల కోడ్ వెలువడిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. ఉరుకులు పరుగులతో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ఏర్పాటుచేశారు. ప్రధాన రహదారులు, వ్యాపార సంస్థలు, దుకాణాల ముందు ఏర్పాటుచేసిన భారీ ఫ్లెక్సీలను ఆదివారం అధికారులు దగ్గర ఉండి తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో గోడలకు అతికించి ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలను సైతం తొలగించారు. రహదారుల వెంబడి విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు.

ఇసుకాసురుల బరితెగింపు

- రిజర్వాయర్‌కు గేట్లు ఏర్పాటుచేయకపోవటంతో నీరు నిల్వలేని వైనం
- ఇష్టారాజ్యంగా తవ్వకాలు

అద్దంకి, మార్చి 17: ఇసుకాసురులు బరి తెగించి వ్యవహరిస్తున్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్లు మరమ్మతులు చేయకపోవటంతో రిజర్వాయర్‌కు చేరిన నీరు మొత్తం దిగువకు విడుదలవుతుంది. దీంతో రిజర్వాయర్‌లో నీటి నిల్వ అతి తక్కువగా ఉంటుంది. దీనిని అవకాశంగా తీసుకున్న ఇసుకాసురులు రిజర్వాయర్ పరిధిలో ఇసుక తవ్వకాలకు తెరలేపారు. రిజర్వాయర్ గర్భంలో ఏకంగా ఎక్స్‌కవేటర్‌లు ఏర్పాటుచేసి ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. మణికేశ్వరం, అనమనమూరు, అద్దంకి తదితర ప్రాంతాలలో ఎక్స్‌కవేటర్‌లతో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఎక్కువ లోతుతో తవ్వకాలు జరుపుతుండటంతో భవిష్యత్‌లో సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితి ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


మణికేశ్వరం వద్ద గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిధిలో ఇసుక తవ్వుతున్న ఎక్స్‌కవేటర్


అద్దంకి సమీపంలో బ్రిడ్జి వద్ద జరుగుతున్న ఇసుక తవ్వకాలు

ఇక అద్దంకి పట్టణానికి సమీపంలో గుండ్లకమ్మ నదిపై ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా కూడా ఇసుక తవ్వకాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా జోరు అందుకున్నాయి. ఎక్స్‌కవేటర్‌లతో తవ్వకాలు చేస్తుండటంతో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కువ లోతు తవ్వకాలు చేస్తుండటంతో సుడిగుండాలు మరింత పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇసుకాసురులు బరితెగింపుని చూసిన ప్రజలు ముక్కున వేలువేసుకుంటున్నారు. యథేచ్ఛగా గుండ్లకమ్మ నదిలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నా ఏఐక్య శాఖ అధికారులు పట్టించుకోకపోవటం మరింత విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలుచేయాలి

చినగంజాం, మార్చి 17: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు పక్కాగా అమలుచేయాలని పర్చూరు ఆర్వో, బాపట్ల ఆర్డీవో జి.రవీంద్ర అన్నారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో కడవకుదురు, చినగంజాం గ్రామాల్లో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించిరా లేదా అనే విషయాలను ఆదివారం ఎంపీడీవో వరప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో కూర్చోవటానికి ఏర్పాటుచేసిన సిమెంట్ బల్లపై ఉన్న పేర్లు కనపడకుండా చేయాలని సూచించారు. దివంగత రాజకీయ నాయకుల విగ్రహాలకు మసుగులు వేయాలని, గ్రామాల్లో ఎక్కడా పార్టీలకు చెందిన బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్‌లు ఉండకుండా చుడాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనిమిరెడ్డి ఎక్కడ?

- రెండు రోజులుగా కనిపించని వైసీపీ అద్దంకి అభ్యర్థి
- సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్
- గాలిస్తున్న అయోధ్యరామిరెడ్డి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పాణెం హనిమిరెడ్డి అదృశ్యమయ్యారు. ఆదివారం ఆయన ఫోన్ కూడా స్విచ్ఛాఫ్‌లో ఉంది. దీంతో ఆపార్టీ నాయకులు ఆయన అచూకీ కోసం ప్రయత్నించడం ప్రారంభించారు. జగన్ ఇటీవల అద్దంకి అభ్యర్థిగా హనిమిరెడ్డిని ప్రకటించారు. రెండు రోజుల నుంచి ఆయన నియోజకవర్గంలో కనిపించడం లేదు. ప్రకటించిన అభ్యర్థులతో మాట్లాడి కొన్ని విషయాలను చేరవేసేందుకు వైసీపీ అధిష్ఠానం రీజనల్ కోఆర్డినేటర్లకు కొన్ని సూచనలు చేసింది. అందులోభాగంగా బాపట్ల జిల్లా కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న అయోధ్యరామిరెడ్డి ఆదివారం హనిమిరెడ్డి కోసం ప్రయత్నించగా ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆయన ఏమయ్యారంటూ మిగిలిన ముఖ్య నేతలకు అయోధ్యరామిరెడ్డి ఫోన్ చేస్తున్నారు.

ఆదివారం రాత్రికి కూడా ఆయన అందుబాటులోకి రాకపోవడంతో ప్రకాశం జిల్లాకు చెందిన కొందరు నేతలకు కూడా అయోధ్యరామిరెడ్డి ఫోన్ చేసి హనిమిరెడ్డి ఎక్కడ, ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. నియోజకవర్గంలో లేరు అంటున్నారు. దీంతో వైసీపీ నేతల్లో కలవరం మొదలైంది. కొంతమంది నేతలైతే పట్టుబట్టి హనిమిరెడ్డిని రంగంలోకి తెచ్చింది రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అని, ఆయన్నే అడగాలంటూ సూచించినట్లు తెలిసింది. అభ్యర్థుల జాబితా ప్రకటించాక ఎవరికీ అందుబాటులో లేకుండా పోవడం వైసీపీ నేతల్లో పెద్ద చర్చనీయాంశమైంది. అభ్యర్థుల ప్రకటన అనంతరం నియోజకవర్గంలో చురుగ్గా పని చేయాల్సిన హనిమిరెడ్డి ముఖ్య నేతలకు కూడా అందుబాటులో లేకుండా వెళ్లడంతో వైసీపీ నేతల్లో అనేక అనుమానాలు ఆరంభమయ్యాయి.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

చీరాలటౌన్, మార్చి 17: ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వన్‌టౌన్ సీఐ శేషగిరిరావు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం జాండ్రపేట, కొత్తపాలెం, స్వర్ణ రైలుగేటు సమీపంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక బృందాలు అధిక సంఖ్యలో పాల్గొని ఓటర్లలో ధైర్యాన్ని నింపారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ

చినగంజాం, మార్చి 17: స్థానిక గంగాపార్వతి సమేత చిదంబరేశ్వర స్వామి దేవస్థానంలో మహాగణపతి విగ్రహ పునఃప్రతిష్ఠ, నూతన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. నూతన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠను పురస్కరించుకొని దేవస్థానం ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యాహవాచన, నిత్య హోమం, నవగ్రహ హోమం, రత్నన్యాసం, ధాతున్యాసం, యంత్ర ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలను రుత్వికలు దంపతులచే నిర్వహించారు. తదనంతరం నవగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజాకార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


హోమాలు నిర్వహిస్తున్న దంపతులు

టంగుటూరి జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

అద్దంకిటౌన్, మార్చి 17: ఆంధ్రుల స్వరూపం, ప్రతిభావమూర్తి టంగుటూరి ప్రకాశం పంతులు అని, ఆయన చరిత్ర తెలిపే పుస్తకంతో నేటి యువత స్ఫూర్తి పొందాలని విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. ఆదివారం మారంవారి సేవా సదన్‌లో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన ప్రతిభామూర్తి ప్రకాశం పంతులు పుస్తకావిష్కరణ సభ డీవీఎం సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మస్తాన్‌రావు పుస్తకాన్ని ఆవిష్కరించి మొదటగా వీరవల్లి రుద్రయ్యకు అందజేశారు. ఈసందర్భంగా అద్దంకిలో ప్రకాశం పంతులు కాంస్య విగ్రహం ఏర్పాటు, అద్దంకితో ఆయన బంధం, ప్రకాశం మిత్రమండలి కృషి, అనేక విషయాలను రచయిత ఈ పుస్తకంలో పొందుపరిచి నేటి, రాబోయే తరాలకు అందించారని వక్తలు కొనియాడారు. ఈసందర్భంగా రచయిత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులను అతిథులు, ప్రకాశం మిత్రమండలి, వివిధ సంస్థల సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్ష, కార్యదర్శులు లక్కరాజు చంద్రశేఖర్, కేవీ పోలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పుట్టంరాజు దంపతులను సత్కరిస్తున్న విద్యుత్‌శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, తదితరులు



సోమశిలలో 12.266 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, మార్చి 17: సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, శనివారం నాటికి జలాశయంలో 12.266 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 1,600, ఉత్తరకాలువకు 600, దక్షిణ కాలువకు 370 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నామని వారు తెలిపారు.



● దినేష్‌కు బాబు బుజ్జగింపు



చంద్రబాబును కలిసిన దినేష్‌రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వీపీఆర్, నారాయణ, బీద తదితరులు

ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ● ప్రభుత్వం రాగానే కార్పొరేషన్ పదవి

ప్రశాంతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మాటిచ్చిన తండ్రికొడుకులు

నెల్లూరు, మార్చి 17(ఆంధ్రజ్యోతి): కోవూరు టీడీపీలో నెలకొన్న సంక్షోభం సమసిపోయింది. టికెట్ ఇవ్వకపోవడంతో తీవ్ర వేదనకు గురై పార్టీకి దూరంగా ఉన్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో బీద రవిచంద్ర, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డిలు గత మూడు రోజులుగా జరిపిన చర్చలు ఫలించాయి. ఆదివారం రాత్రి ప్రధాని మోదీ సభ అనంతరం చంద్రబాబు నివాసంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, దినేష్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణ, బీద రవిచంద్రలు సమావేశం అయ్యారు. దినేష్‌రెడ్డి భవిష్యత్తు బాధ్యత నాది.. అంటూ చంద్రబాబు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి భరోసా ఇచ్చారు. టీడీపీ కుటుంబానికి తండ్రి, కొడుకులు చేసిన సేవను పార్టీ ఎప్పటికి మరిచిపోదని, సముచిత స్థానంతో గౌరవిస్తుందని చంద్రబాబు అన్నారు. 2027లో దినేష్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని అధినేత హామీ ఇచ్చారు. దీంతో సంతృప్తి చెందిన తండ్రి, తనయులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకువస్తామని చంద్రబాబుకు మాట ఇచ్చారు. దీంతో కోవూరులో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

● నిఘా నేత్రాలు నిస్తేజం



ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పట్టణ హెడ్ క్వార్టర్‌లో నేరాలను అరికట్టడానికి ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నేల చూపులు చూస్తున్నాయి. గతంలో పట్టణంలోని గేట్ సెంటర్ కూడలి, పంచాయతీ బస్టాండు, సంగం రోడ్డు కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి వాటిని పోలీస్‌స్టేషన్‌కి అనుసంధానం చేశారు. అయితే ఆ సీసీ కెమెరాల్లో కొన్ని అసలు పనిచేయడం లేదు. మరి కొన్ని సక్రమంగా పనిచేయడంలేదు. ఇప్పటికైనా సీసీ కెమెరాలు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

- పొదలకూరు

● ముసుగు పడింది!

కోడ్ అమలులోకి రావడంతో జిల్లాలోని రాజకీయ నేతల విగ్రహాలకు రెవెన్యూ సిబ్బంది ముసుగులు తొడిగారు. సంగం మండలంలోని వైఎస్ఆర్, గౌతమ్‌రెడ్డి విగ్రహాలకు ముసుగులు వేశారు. సచివాలయాల్లో ఉన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఫొటోపై పేపరు అంటించారు.



- సంగం

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

● 60శాతం మంది విద్యార్థుల హాజరు ● జాయింట్ కలెక్టర్ పరిశీలన

నెల్లూరు (విద్య), మార్చి 17: జిల్లాలో గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. నెల్లూరు రూరల్ పరిధి కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటైన పరీక్ష కేంద్రాలను ఆదివారం ఉదయం జేసీ, ఏపీ పీఎస్‌సీ సెక్షన్ అధికారులు ఆరోగ్య రాణి, సునీత కలిసి పరిశీలించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టడంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. 13 మంది సీనియర్ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమించామన్నారు. జిల్లాలోని 13 కేంద్రాల్లో ఉదయం పరీక్షకు 6,955 మంది హాజరు కావాల్సి ఉండగా, 4,236 మంది హాజరయ్యారని, 2,719 మంది గైర్హాజరు కాగా 60.91 శాతం హాజరుశాతం నమోదైందన్నారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 6,955 మంది హాజరు కావాల్సి ఉండగా, 4,196 మంది హాజరు అయ్యారని 2,759 మంది గైర్హాజరయ్యారవడంతో 60.33 శాతం హాజరు నమోదైందన్నారు.



కనుపర్తిపాడులోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ సేతు మాధవన్ తదితరులు



నెల్లూరు : వీఆర్ పీజీ సెంటర్‌లో పరీక్ష రాసేందుకు వెళుతున్న అభ్యర్థులు

● పటిష్ట బందోబస్తు

నెల్లూరు(క్రైం) : జిల్లాలో గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఎస్పీ సీహెచ్ సౌజన్య నెల్లూరు వీఆర్ పీజీ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాల, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగిన బందోబస్తు ఏరాట్లు చేశామన్నారు.

'టెన్'షన్ వద్దు!

● ప్రశాంతంగా పరీక్షలు రాయండి
● నేటి నుంచి పదోతరగతి పరీక్షలు
● జిల్లాలో 176 కేంద్రాల్లో నిర్వహణ
● సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాట్లు
● హాజరుకానున్న 32,746 మంది విద్యార్థులు

నెల్లూరు (విద్య), మార్చి 17: పదోతరగతి పరీక్షలు సోమవారం (నేటి) నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకుగాను విద్యాశాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు నేలపరీక్ష తప్పేలా చర్యలు చేపట్టారు. అలాగే మాల్‌ప్రాక్టీస్ నిరోధానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షల్లో ప్రశ్నపత్రంపై కోడ్ అమలు చేస్తున్నారు. దీనివల్ల ప్రశ్నపత్రం లీక్ కావడం వంటి సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను అందచేస్తారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.245 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నారు. గంటముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. అత్యవసర పరిస్థితి, ఇతర అనారోగ్య కారణాలే మేనా ఉంటే 5 నుంచి 10 నిమిషాలపాటు వెసులుబాటు కల్పిస్తారు.

● అర్ధగంట ముందే ప్రశ్నపత్రం

పదోతరగతి ప్రశ్నపత్రాలను ఇప్పటికే జిల్లాలోని 48 పోలీస్‌స్టేషన్ లలో భద్రపరచగా, పరీక్షకు 30 నిమిషాల ముందు మాత్రమే వాటి ని ఆయా మండల కేంద్రాల నుంచి పరీక్ష కేంద్రాలకు తరలిస్తారు. పరీక్ష రాసే సమయంలో విద్యుత్ అసౌకర్యం కలగకుండా చూస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే తాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు ఏఎన్ఎంలు కూడా మెడికల్ కిట్‌లతో అందుబాటు లో ఉంటాయి. పరీక్షకు వెళ్లే విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో హాల్‌టికెట్ చూపితే ఉచితంగా ప్రయాణించవచ్చు.

● 32,746 మంది హాజరు...

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ ఏడాది 16,709 మంది బాలురు, 15,987 మంది బాలికలు కలిపి మొత్తం 32,746 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్నారు. మొత్తం 176 పరీక్ష కేంద్రాల్లో ఏడు కేంద్రాలను సమస్యాత్మకంగా ఉన్నాయని గుర్తించారు. వాటిల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యా ర్థులకు జంబ్లింగ్ విధానంలో పరీక్షలు ఉంటాయి. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.



పదోతరగతి పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న విద్యాశాఖ జేడీ మువ్వా రామలింగం

● హాల్‌టికెట్స్ ఇవ్వకుంటే చర్యలు...

విద్యార్థులు ఫీజులు చెల్లిం చలేదని, మరే ఇతర కారణా లతో హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడితే సంబం ధిత పాఠశాలలపై చర్యలు తప్పవని డీఈవో హెచ్చరించారు. పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో విద్యార్థులే నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కూడా కల్పించిందన్నారు.



మనుబోలు హైస్కూల్‌లో రూము నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

● కాల్ సెంటర్ ఏర్పాటు

ఏవైనా సమస్యలు తమకు తెలియచేసేందుకు కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు వారి సమస్యలను తెలియచేసేందుకు 8341408109 నెంబరును సంప్రదించాలన్నారు.

● పాఠశాలలకు సెలవు

పదోతరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లోని ఇతర తరగతులకు సెలవు ప్రకటించారు. కొన్ని కేంద్రాల్లో ఉదయం రెగ్యులర్ పదోతరగతికి, మధ్యాహ్నం ఓపెన్‌స్కూల్ సొసైటీ పరీక్షలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఇతర తరగతుల వారికి సెలవులు ఉంటాయి.

● పరీక్షలకు 'టెన్' షన్ పడొద్దు

పరీక్షలను విద్యార్థులు పండుగలా జరుపుకోవాలి. ఏడాదంతా కష్టపడి చది విన చదువుకు పరీక్షల రోజునే విద్యార్థికి మార్కుల రూపంలో గుర్తింపు లభిస్తుంది. కాబట్టి ప్రశాంతవాతావరణంలో పరీక్ష రాయాలి.

నేటి నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

జిల్లాలో ఈనెల 18వతేదీ నుంచే ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నట్లు డీఈవో రామారావు తెలిపారు. పదోతరగతికి 11 సెంటర్‌లు, ఇంటర్‌కు 19 సెంటర్‌లు కలిపి మొత్తం 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజూ ఆయా పరీక్ష కేంద్రా ల్లో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షలకు మొత్తం టెన్త్‌కు 1,713 మంది, ఇంటర్‌కు 3,591 మంది కలిపి మొత్తం 5,304 మంది హాజరవుతున్నారని తెలిపారు.

ప్రజాగళంతో జగన్‌కు వణుకు

● ఉమ్మడి జిల్లాలో పదికి పది గెలుస్తాం...
● నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి నారాయణ



జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న నారాయణ, కోటంరెడ్డి తదితరులు

నెల్లూరు (వైద్యం)మార్చి 17: తెలుగుదేశం, బీజేపీ, జనసేనల ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో నిర్వహించిన ప్రజాగళం సభతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వణుకు మొదల యిందని నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం నెల్లూరు నుంచి ప్రజాగళం సభకు వెళ్లే బస్సులకు ఆయన ఎస్‌వీజీఎస్ కళాశాల మైదానం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఐదేళ్ల రాక్షస పాలనలో ప్రజలు విసిగి పోయారన్నారు. చిలకలూరి పేట బహిరంగ సభకు వేలాదిమంది తరలివచ్చారని తెలి పారు. ఒకప్పుడు బస్సులు పెడుతున్నాం.. రమ్మని పిలిస్తే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలే స్వచ్ఛందంగా వస్తున్నారని ఆయన వివరించారు. రానున్న ఎన్నికలలో ఉమ్మడి నెల్లూరులో పదికి పది స్థానాలు గెలుస్తామని పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రజాదరణ చూస్తుంటే టీడీపీ పట్ల, నారాయణ పట్ల ఎంత అభిమానం ఉందో తెలుస్తున్నదన్నారు. టీడీపీ నెల్లూరు నగరాధ్యక్షుడు మామిడాల మధు తదితరులు మాట్లాడారు.

నేటి నుంచే ఒంటిపూట బడులు

● చెట్ల కింద తరగతులు నిర్వహిస్తే చర్యలు
● మధ్యాహ్న భోజనం తరువాతే విద్యార్థులు ఇంటికి..

నెల్లూరు (విద్య), మార్చి 17: మార్చి మూడోవారంలోనే ఎండలు మండుతున్నాయి. ఏవైనా పనులుంటే అందరూ కూడా ఉదయాన్నే చక్కబెట్టుకుంటున్నారు. తరగతి గదిలో కూర్చున్నా విపరీతమైన ఉక్కపోత. ఈ క్రమంలో విద్యాశాఖ ఒంటిపూట బడులను ప్రకటించింది. ఈనెల 18వతేదీ (సోమవారం)నుంచి అన్ని పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఈవో పీజేవీ.రామారావు తెలిపారు. ఆదివారం జిల్లా పరీక్షల విభాగం కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు.

● ఎండల తీవ్రత ఎక్కువ

ఎండల తీవ్రత ఈ ఏడాది ముందుగానే మొదలైంది. పది రోజులుగా భారీ ఉష్ణోగ్ర తలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఒంటిపూట బడులను ప్రకటించింది. సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న తరుణంలో ఒకటి నుంచి 9వతరగతి వరకు అన్ని ప్రభుత్వ, జడ్పీ, మునిసిపల్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు కూడా ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించా లని ఆదేశాలను జారీ చేశారు.

● సూచనలు పాటించండి !

అన్ని మేనేజ్‌మెంట్‌ల పాఠశాలలకు విద్యా శాఖ పలు సూచనలు జారీ చేసినట్లు డీఈవో తెలిపారు. ఏప్రిల్‌లో రెండో శనివారాన్ని పని దినంగా పరిగణించాలన్నారు. గ్రామ పంచాయితీ, ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖల సహకారంతో అన్ని పాఠశాలల్లో తగిన నీటివసతి ఏర్పాటు చేసుకోవడంతో పాటు శుద్ధి యంత్రాలను సిద్ధ చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లోనూ, చెట్లకింద తరగతులు నిర్వహిం చకూడదన్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేయాలని, భోజనం అందించాకే విద్యార్థులను ఇళ్లకు పంపించాల న్నారు. ఎవరైనా వేసవి తాపానికి గురైతే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు పాఠశాల పరిసరాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు వీటిపై దృష్టి సారించి కచ్చితంగా అమలు చేయాలన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సోమవారం) : 6.25
సహరి (మంగళవారం) : 4.53



ప్రసన్నుడి రథం ట్రయిల్ రన్
విజయవంతం

బిట్రగుంట, మార్చి 17: బోగోలు మండలం కొండబిట్రగుంటలో ఆదివారం శ్రీవారి రథం ట్రయిల్ రన్ విజయవంతంగా పూర్తయింది. ముందుగా యాగ్నికులు రథానికి మహాసంప్రోక్షణ, శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు వీపూరి సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. స్వామివారి ఉత్తర ద్వారం దిగువ మెట్ల వద్ద ఉన్న ప్రధాన మండపంలో విశ్వక్సేన, కలశ పూజలు, దోషపరిహార శాంతిహోమం నిర్వహించారు. అనంతరం ఆలయంలోని ఉత్సవ మూర్తులను మండపానికి చేర్చి పూజలు చేశారు. ఆలయ ఈవో ఏ రాధాకృష్ణ, పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి దంపతులు ఈ కార్యక్రమాన్ని జరిపించారు.

● రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

కొండ బిట్రగుంట ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ఈనెల25 తేదీ వరకు నిర్వహించనున్నారు. 19న ఉద యం గిరిప్రదక్షిణ ఉత్సవం, రాత్రి అంకురార్పణ. 20న ధ్వజారోహణం, కొడిముద్దలు, శేషవాహనసేవ జరుగుతాయి. 21న హనుమంతసేవ, 22న గరుడసేవ, 23న తెప్పోత్సవం, గజవాహనసేవ. 24న కల్యాణం, రథోత్సవం, సా యంత్రం చక్రస్నానం, రాత్రి అలకల తోపు, అశ్వావాహనసేవ, ధ్వజఅవరోహణం. 25న పుష్పయాగం, ఏకాంతసేవ నిర్వహించనున్నారు.



బుచ్చి మంగలికట్ట లేఅవుట్‌లో నాసిరకంగా నిర్మించిన జగనన్న ఇళ్లు

వారి ఆశలు.. వీరి ఆడంబరాలు !

● పేదల ఇళ్ల నిర్మాణాల్లో భారీ అవినీతి
● నిర్మించకనే నగదు తీసేసుకున్న కాంట్రాక్టర్లు
● గిరిజనుల సొమ్ముతో పలువురు పరారీ
● పూర్తయింది 8805 ఇళ్లు.. చెల్లించింది రూ.478 కోట్లు

నెల్లూరు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పేదలకు సొంతిళ్ల సంగతి దేవుడెరుగు... ఆ గృహాల మాటున కొందరు పెద్దలకు మాత్రం కాసులు కురుస్తున్నాయి. సొంత ఇళ్లు కట్టిస్తే తమ కష్టాలు తప్పుతాయని పేదలు నాలుగేళ్లుగా ఆశగా ఎదురుచూస్తూనే ఉన్నారు. కానీ వీరి ఆశలను మాత్రం క్యాష్‌గా మార్చుకొని కొందరు విలాసంగా జీవిస్తున్నారు. ఎంతలా అంటే కొందరు కాంట్రాక్టర్లు, హౌసింగ్ అధికారులు భారీ భవంతులు నిర్మించుకునేలా.. విలాసవంతమైన కార్లు కొనుక్కునేలా..మరీ ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన ఓ కాంట్రాక్టరు దర్జాను చూసి పేదలే కాదు అధికారులు, రాజకీయ నాయకులు కూడా నివ్వెరపోతున్నారు. నెల్లూరే కాదు తిరుపతి జిల్లాలోనూ నాలుగో వంతు ఇళ్ల నిర్మాణాన్ని ఈ ఒక్క కాంట్రాక్టరే తీసుకున్నారు. పూర్తి చేసిన ఇళ్లకు, ఈ కాంట్రాక్టరుకు చెల్లించిన డబ్బులను పోలిక చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే.! ఇలాంటి వారే మరో ఇద్దరు కాంట్రాక్టర్లు కూడా ఉండడం గమనార్హం. పేదల డబ్బులతో సొంత గూడు నిర్మించాల్సిన వారు ఆ డబ్బులతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుం డడం జగనన్న ఇళ్ల పథకంలో అవినీతి స్థాయిని తెలియజేస్తోంది.

● జగనన్న ఇళ్ల నిర్మాణంలో అవినీతి

సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించకుండానే నిర్మించినట్లుగా బిల్లులు చేసుకొని తినేయడం ఒక పెద్ద కుంభకోణం అయితే, జగనన్న లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్లలో అంతకుమించి అవినీతి జరుగుతున్నట్లు అక్కడ పరిస్థితులను పరిశీలిస్తే స్పష్టమవుతోంది. జగనన్న లేఅవుట్లలో మొత్తంగా 63,135 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిర్మాణాలు ప్రారంభమై దాదాపు నాలుగేళ్లు కావస్తోంది. ఇప్పటికి పూర్తయింది 8805 ఇళ్లు మాత్రమే..!. 923 ఇళ్లు అసలు ప్రారంభమే కాలేదు. మరో 22,278 ఇళ్లకు బేసుమట్టం కూడా వేయలేదు. 17,587 ఇళ్లు బేస్ స్థాయిలో ఉండగా 4508 ఇళ్లు రూఫ్ లెవల్, 9034 ఇళ్లు రూఫ్ కాంక్రీట్ దశలో ఉన్నాయి. వీటికి గానూ ఇప్పటివరకు చెల్లించింది అక్షరాలా రూ.478.29 కోట్లు..! లేఅవుట్లలో సొంతంగా నిర్మించుకునేవారు ఉండగా, ఆప్షన్-3 కింద ప్రభుత్వమే కొందరు కాంట్రాక్టర్ల చేత నిర్మాణాలు చేయిస్తోంది. జిల్లాలో కాంట్రాక్టర్లకు 29,289 ఇళ్లను అప్ప గించారు. అందులో 30 ఇళ్లు అసలు ప్రారంభమే కాకపోగా మరో 2297 ఇళ్లు పునాది గుంతల దశ దాటలేదు. ఇంకో 10,750 ఇళ్లు బేస్ స్థాయిలోనే ఉన్నాయి. 606 ఇళ్లు లింటెల్ లెవల్, 2929 ఇళ్లు రూఫ్ లెవల్, 7548 ఇళ్లు రూఫ్ కాంక్రీట్ స్థాయిలో ఉన్నాయి. మొత్తంగా కాంట్రాక్టర్లు నాలుగేళ్లలో పూర్తి చేసింది 5063 ఇళ్లు మాత్రమే. ఇప్పటి వరకూ చెల్లించిన రూ.478.29 కోట్లలో కాంట్రాక్టర్లకు చెల్లించిన మొత్తమే సింహభాగం ఉంది.

● కాంట్రాక్టర్లకు బాధ్యతేది..?

ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలను మంజూరు చేస్తోంది. ఆ డబ్బులతో ఇంటిని నిర్మించడం సాధ్యం కాదని చెబుతూ కాంట్రాక్టర్లు లబ్ధిదారుల నుంచి అదనంగా వసూలు చేశారు. గిరిజనులకు ప్రభుత్వం అదనంగా మరో రూ.15 వేలు సాయం చేస్తుండగా దానిని కూడా కాంట్రాక్టర్లు తీసేసుకున్నారు. డీఆర్డీఏ ద్వారా రూ.30 వేలను ఇంటికి రుణంగా మంజూరు చేయగా ఆ మొత్తాన్ని కూడా తీసుకున్న కాంట్రాక్టర్లు ఇళ్లను మాత్రం నిర్మించి ఇవ్వలేదు. చాలా చోట్ల నిరుపేదల డబ్బులు తీసుకొని కాంట్రాక్టర్లు పత్తా లేకుండా పోయారు. ఇటీవల పలు చోట్ల గిరిజనులు ఆందోళన చేస్తుండడమే ఇందు కు నిదర్శనం. అసలు కాంట్రాక్టర్లకు ఇంటి నిర్మాణ బాధ్యతలను అప్పగించే క్రమంలోనే ఒక నిబంధన అంటూ పాటించలేదన్న విమర్శలున్నాయి. సాధారణంగా టెండర్లు పిలిచి వర్కు అప్పగిస్తే ఆ కాంట్రాక్టర్ తప్పుచేసినా బ్యాం కు గ్యారెంటీని సీజ్ చేసేందుకు అవకాశముం టుంది. కానీ పేదల ఇళ్ల నిర్మాణాలను అధికారులు ఇష్టమొచ్చినట్లు ఎవరెవరికో అప్పగించారు. కనీసం క్వాలిటీ కంట్రోల్ లేకుండా వారికి రూ.కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారు. దీనిపై విచారణ జరిపి అది నిజమని తేలితే సదరు కాంట్రాక్టర్లన ఉంచి పేదల సొమ్మును ఎలా రికవరీ చేయాలి.. అంటే ఎవరి దగ్గరా సమాధానం లేదు. పేదల ఇళ్ల నిర్మా ణాల్లో అవినీతిపై గతంలోనే ఆధారాలతో సహా ఫిర్యాదులు అందడంతో ఏడాది క్రితం జిల్లా కలె క్టర్.. జాయింట్ కలెక్టర్‌ను విచారణకు ఆదేశించారు. కానీ ఆ విచారణ ఏమైందో కూడా తెలియదు.

పేదల సొమ్ముతో విలాసాలు

జిల్లాలో 180 మంది కాంట్రాక్టర్లకు అధికారులు ఇళ్ల నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. మెజారిటీ ఇళ్లను ముగ్గురు, నలుగురు మాత్రమే తీసుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన ఓ కాంట్రాక్టరు ఒక్కరే మూడు పేర్లతో 7680 ఇళ్లను తీసుకున్నారు. ఆయన ఇప్పుడు వరకు పూర్తి చేసింది 1080 ఇళ్లు మాత్రమే. కానీ ఆ కాంట్రాక్టరు చెల్లించిన మొత్తం రూ.115 కోట్లుగా ఉంది. ఈ కాంట్రాక్టరు తిరుపతి జిల్లాలోనూ 5227 ఇళ్లను తీసుకోగా ఇప్పటికి 64 ఇళ్లు పూర్తి చేశారు. అక్కడ రూ.56.49 కోట్లు చెల్లింపులు చేశారు. ప్రస్తుతం గృహనిర్మాణ శాఖలో ఈ కాంట్రాక్టరు హవా కొనసాగుతున్నట్లు అక్కడి సిబ్బంది చెప్పుకుంటు న్నారు. ఆ శాఖలో పనిచేస్తున్న ఓ కంప్యూటరు ఆపరేటరే ఈ కాంట్రాక్టరు వద్ద కూడా పనిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ కంప్యూటరు ఆపరేటర్ ద్వారా పనులు చేయకుండానే లెక్కకు మించి బిల్లులు పెడుతూ ప్రజాధనాన్ని లాగేసుకుంటున్నారని ఆ శాఖలో చర్చించుకంటున్నారు. అలానే జిల్లాలో మరో కాంట్రాక్టరు 1944 ఇళ్లు తీసుకోగా ఇప్పటికి 108 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారు. సదరు కాంట్రాక్టరుకు రూ.19 కోట్లకు పైగా బిల్లులు చెల్లించారు. ఈ కాంట్రాక్టరు ఇళ్లు నిర్మించకుండా తప్పించుకొని తిరుగుతున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇళ్లు నిర్మిస్తున్న 180 మంది కాంట్రాక్టర్లలో మెజారిటీ కాంట్రాక్టర్లు ఒక్క ఇళ్లు కూడా పూర్తి చేయలేదు. కానీ వారికి రూ.లక్షల్లోనే బిల్లులు చెల్లించడం గమనార్హం. ఈ కాంట్రాక్టర్ల సాయంతో గృహ నిర్మాణ శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులు విలాసవంతమైన ఇళ్లు నిర్మించుకుంటున్నట్లు సమాచారం.

కోడ్ కూసింది.. ముసుగు పడింది !

ఆత్మకూరు, మార్చి 17: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు సెంటర్లతో పాటు మండలంలోని గ్రామాల్లోని ముఖ్యమైన కూడళ్లలోని రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వద్ద రాజకీయ నేతల ఫొటోలను తొలిగించారు. వివిధ ప్రాంతాల్లో దర్శనమిస్తున్న రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలిగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలు జరగకుండా జాగ్రత్త పడ్డారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రచార వాహనాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జాతీయ రహదారిపై ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను చేపడతామన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు.

ఉదయగిరి: పట్టణంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ పంచాయతీ సిబ్బందితో ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు తొలగించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు తొలగించి పంచాయతీ కార్యాలయానికి తరలించారు. మండలంలో 17 పంచాయతీల పరిధిలో ఎలాంటి జెండాలు, వాల్ పోస్టర్లు ఉండరాదని ఆయా పంచాయతీల కార్యదర్శులకు సూచించారు.



ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో నేతల విగ్రహాలకు ముసుగులు



ఉదయగిరిలో సిబ్బందిచే ఫ్లెక్సీలను తొలగిస్తున్న ఎంపీడీవో ఈశ్వరమ్మ

ప్రజాగళం సభకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



కందుకూరు : బస్సుకు జెండా ఊపుతున్న నాగేశ్వరరావు

కందుకూరు, మార్చి 17: తెలుగుదేశం, జనసేన, బీజేపీలు ఉమ్మడిగా చిలకలూరిపేట స మీపంలో నిర్వహించిన ప్రజాగళం సభకు ఆదివారం నియోజకవర్గం నుంచి తెలుగుతమ్ముళ్లు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గం నలుమూలల నుంచి ఏర్పాటు చేసిన బస్సులు, కార్లు, ఇతర వాహనాలలో మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ అనుబంధ కమిటీల బాధ్యులతో పాటు యువకులు, మహిళలు అధికసంఖ్యలో తరలివెళ్లడం విశేషం. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.

అల్లూరు : అల్లూరు నుంచి టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో ప్రజాగళం సభకు తరలివెళ్లారు. బీద గిరిధర్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణచైతన్య, మేడా కృష్ణారెడ్డి, సామంతుల పరంధామిరెడ్డి, ఎందేటి హరికృష్ణ, రామకృష్ణారెడ్డి, మేడా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, నజీర్ బాషా, గుంజి రుద్రయ్య, అరగల రమణయ్య, ఆట తిరుమల పాల్గొన్నారు.

లింగసముద్రం: లింగసముద్రం, పెంట్రాల, రాళ్లపాడు, పెదపవని, ముత్యాలపాడు, చినపవని, అన్నెబోయినపల్లి, వీఆర్ కోట, గంగపాలెం, తిమ్మారెడ్డిపాలెం గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు బస్సులు, కార్లు ఇతర వాహనాలలో తరలివెళ్లారు. రంగయ్య, అడపా నర్సయ్య, గాలంకి ప్రసాద్, కిలారి కొండయ్య, మద్దెల రామారావు, జంపాల కృష్ణయ్య, జంపాల శివప్రసాద్, అత్తంటి రంగయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని 21 గ్రామ పంచాయతీల నుంచి సుమారు 20 బస్సులు, 10 కార్లలో సుమారు వెయ్యి మందికి పైగానే టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ప్రజాగళం సభకు వెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో నాయకులు పరిటాల భాస్కర్‌రావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్‌నాయుడు, కాకుమాని హర్షకుమార్ తరలివెళ్లారు.

బిట్రగుంట: 16పంచాయతీల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు ప్రజాగళం సభకు తరలివెళ్లారు. ఇబ్రహీంపేటలో బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు పార్టీల జెండాలను ఊపి బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎన్ ఎస్ యాదవ్, మాజీ అధ్యక్షుడు జీ.వెంకటేశ్వర్లు, నేతలు కార్యకర్తలు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, వై.వెంకటేశ్వర్లు, పీ.సుబ్బయ్య, ఆదిశేష య్య, హరిబాబు పాల్గొన్నారు.

కలువాయి: ప్రజాగళం సభకు కలువాయి నుంచి వాహనాల్లో తెలుగు తమ్ముళ్లు తరలివె ళ్లా రు. టీడీపీ మండల అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్య కర్తలు ఉన్నారు.

ఉదయగిరి రూరల్: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తొలిసారిగా చిలకలూరిపేటలో నిర్వ హించే ప్రజాగళం సభకు నియోజకవర్గ ఉమ్మ డి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేస్ ఆధ్వర్యంలో ఉదయగిరి, దుత్తలూరు మండలాల నుంచి టీడీ పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో భారీసంఖ్యలో తరలివెళ్లారు. ఆయా మండలాల్లో వాహనాలను టీడీపీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు.

చేజర్ల: టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. వారి వెంట టీడీపీ మం డల కన్వీనర్ రావి లక్ష్మీనరసారెడ్డి, బీజేపీ జిల్లా బీసీ నాయకులు బత్తుల కిష్టయ్య ఉన్నారు.

సంగం: తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఆధ్వ ర్యంలో ప్రజాగళం బహిరంగ సభకు సంగం టీడీపీ నాయకులు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీనివాసులురెడ్డి, దయాకర్, రసూల్, శ్రీనివాసులు, మంజులనాయుడు కారులో బయలుదేరి వెళ్లారు.



సంగం నుంచి బయలుదేరిన టీడీపీ నాయకులు



కలువాయి: ప్రజాగళం సభకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

రేపటినుంచి చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాలు

కలువాయి, మార్చి 17: కుల్లూరులో ఈ నెల 19 నుంచి మొదలుకానున్న చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం కోరారు. 19న అంకురారోపణ, 20న స్వామి వారం కల్యాణం, 21న ఏకాంతసేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ ట్రస్టు వెలిశెట్టి ప్రభాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ఉదయగిరి రూరల్, మార్చి 17: పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన కందుల మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆదివారం టీడీపీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఎన్.నరసింహా, బీ.నరసింహులు, మట్ల మురళి, ప్రవీణ్ పాల్గొన్నారు.

నాగారపమ్మదేవికి ప్రత్యేక పూజలు

సంగం, మార్చి 17: కోలగట్ల పెన్నానది ఒడ్డున వెలసిన నాగారపమ్మదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరించారు. అనంతర భక్తులు పొంగళ్ల నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం



వరికుంటపాడు, మార్చి 17: భోగ్యంవారిపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలోని 565 జాతీయ రహదారిపై ఉన్న వంతెన ప్రమాదాలకు నిలయంగా మారింది. శిథిలావస్థకు చేరిన వంతెనలో పెచ్చులూడి గుంతలమయంగా మారి కుంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నది. ఇది ఎప్పుడు కూలుతుందో అని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే రహదారి కావడంతో నిత్యం వాహనాల రద్దీ కొనసాగుతోందని ఈ వంతెనకు ఉన్న రక్షణగోడ సైతం పూర్తిగా దెబ్బతినడంతో ఎక్కడ ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందోనని వాహనదారులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

కర్మక్రతువుల అరుగుపై ఆందోళన

సంగం, మార్చి 17: స్థానిక దళివాడకు వెళ్లే మార్గంలో నిర్మించే కర్మక్రతువుల అరుగును కాలనీకి దూరంగా నిర్మించాలని ఆదివారం దళితులు ఆందోళన చేశారు. గ్రామానికి చెందిన ఓ సామాజికవర్గం ఎప్పటి నుంచో ఇరిగేషన్ సిబ్బంది కోటర్స్‌కు ఎదురుగా ఉన్న పెన్నానది ఒడ్డున కర్మక్రతువులు నిర్వహిస్తున్నారు. అక్కడ అరుగు కూడా ఉండేది. పెన్నా నూతన బ్యారేజీలో పొర్లుకట్టలు వేయడంతో కర్మక్రతువులు నిర్వహించే అరుగు పూడిపోయింది. ఆ అరుగుకు ప్రత్యామ్నాయంగా దానికి సమీపంలో పంచాయతీ ఆధ్వర్యంలో నూతన అరుగు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆ మార్గంలో వెళ్లే దళిత కాల నీవాసులు కర్మక్రతువుల అరుగు నిర్మించవద్దని ఆందోళన చేశారు.



ఆందోళన చేస్తున్న సంగం గ్రామస్థులు

ఆనం సమక్షంలో టీడీపీలో భారీగా చేరికలు

సంగం, మార్చి 17: మర్రిపాడుకు చెందిన మద్దిపాటి హరిరెడ్డి, చేవూరు జనార్ధన్ రెడ్డి ముడి భీమేశ్వరరెడ్డి, కాకు సురేష్, గొల్లపల్లి హజరత్తయ్య పలువురు వైసీపీ కార్యకర్తలు వైసీపీని వీడి ఆదివారం మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికి ఆనం టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. ఆత్మకూరులో ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. దువ్వూరుకు చెందిన ముస్లిం యువకులు మొఘల్, నాయబ్, హబీబ్ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు టీడీపీలో చేరారు.



ఆనం సమక్షంలో టీడీపీలో చేరిన దువ్వూరు ముస్లిం యువకులు

ప్రశాంతతతోనే లక్ష్యసాధన

- సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం

ఆత్మకూరు, మార్చి 17: ధ్యానంతో మనిషిలో ప్రశాంతత పెరిగి విజయాలు, శక్తిసామర్థ్యాలు పెరిగి లక్ష్యసాధనతో ముందుకు వెళతారని సీనియర్ పిరమిడ్ మాస్టర్లు డాక్టర్ చంద్రా సుబ్రమణ్యం, పవన్‌కుమార్ తెలిపారు. ఆత్మకూరులోని ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా ఉన్న శ్రీషిర్డీసాయి పిరమిడ్ కేంద్రంలో ఆదివారం ధ్యాన ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జీవిత లక్ష్యాలు, నమ్మకాలు, ఆలోచనలు, సంకల్పాలు తదితర అంశాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మితిమీరిన వ్యామోహం..మమకారం మనశ్శాంతి లేకుండా చేస్తాయన్నారు. ఎప్పటికప్పుడు పాత ఆలోచలను, నమ్మకాలను విడిచిపెట్టినపుడే మార్పు సాధ్యపడుతుందన్నారు. బుద్ధభగవానుడి అష్టాంగమార్గం మనశ్శాంతికి, ముక్తికి మంచిమార్గమన్నారు. మనశ్శాంతి పొందాలంటే మనస్సును సాత్వికగుణంలో ఉంచుకోవాలని, అందుకు ధ్యానం ఒక్కటే మార్గమని తెలిపారు. ధ్యానంతో బుద్ధిబలం పెరగడంతో పాటు శరీరంలో నాడిశుద్ధి జరిగి రోగాలు దూరమవుతాయన్నారు. ధ్యాన సాధకులు సజ్జనసాంగత్యానికి ఆత్మవిజ్ఞాన పుస్తకాలు ఎక్కువగా చదవాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి శాఖాహారం ఉపయుక్తమన్నారు. సర్వజీవులను ప్రేమతో, కరుణతో ఆదరించి జీవహింసను రూపుమాపేందుకు ధ్యానసాధకులు కృషి చేయాలని కోరారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

ఉదయగిరి రూరల్: త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని సీఐ వేల్పుల గిరిబాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డిలు కోరారు. ఆదివారం ఉద యగిరి పట్టణ పురవీధులతో పాటు మండలంలోని సంజీవ రాజుపల్లి, చెరువుపల్లి, అయ్య వారిపల్లి, చెర్లోపల్లి, బిజ్జంపల్లి, లింగంనేనిపల్లి, పుల్లాయపల్లి, శకునాలపల్లి గ్రామాల్లో బీఎస్ఎఫ్ జవాన్లతో కవాతు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు పాల్పడకుండా స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. వివాదాలకు పాల్పడినా, ఘర్షణలకు దిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఎస్ఐలు శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ఉదయగిరిలో కవాతు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ జవాన్లు

నేటినుంచి పదో తరగతి పరీక్షలు

ఉదయగిరి, మార్చి 17: స్థానిక ప్రభుత్వ ఉన్నత, సెయింట్‌మేరీ ఇంగ్లీష్ మీడియం, మండలంలోని గండిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంఈవో షేక్ మస్తాన్‌వలి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడితే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించార. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరిగినా డిపార్టుమెంట్ అధికారులు బాధ్యత వహించాలన్నారు.

చేజర్ల: పదో తరగతి పరీక్షల నిర్వహణకు సర్వంసిద్ధం చేసినట్లు ఎంఈఓ-2 మస్తానయ్య తెలిపారు. మండలపరిధిలో 460 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 120 మంది, విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 120 మంది విద్యార్థులు పరీక్షలు అర్హులన్నారు. అరగంట ముందు కేంద్రానికి చేరుకోవాలన్నారు.

ఆత్మకూరు: మండలంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ నజీర్‌బాషా తెలిపారు. సోమవారం నుంచి ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, సెయింట్ మేరీస్, శ్రీనివాస ఇంగ్లీషమీడియం హైస్కూళ్లలో, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలకు చెందిన 750మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్యసౌకర్యాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పరీక్షలు జరిగేలా చూస్తామన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

చివరిసారి పోటీ చేస్తున్నా.. ఆదరించండి : విష్ణు

అల్లూరు, మార్చి 17 : సార్వత్రిక ఎన్నికల్లో చివరి సారి పోటీ చేస్తున్నానని.. ఈ ఒక్కసారి ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. ఆదివారం అల్లూరు పట్టణ పరిధిలోని ఉడ్డీపగుంట, చవటపాలెంలో ఆయన సతీమణి శివప్రియతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలోనే ఉంటూ నేటికీ తనవంతు సహకారాన్ని అందిస్తూనే ఉన్నానని, తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇవే తన చివరి ఎన్నికలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరాజు బాలకృష్ణంరాజు, యరటపల్లి శేఖర్‌రెడ్డి, గుండవరపు సుధాకర్‌రెడ్డి, కత్తుల విజయకుమార్, మిరియాల వెంకటేశ్వర్లు రెడ్డి, విష్ణు అభిమానులు పాల్గొన్నారు.



ఉడ్డీపగుంటలో ప్రచారం చేస్తున్న విష్ణు, శివప్రియ

ఆర్టీసీ బస్సును రాత్రివేళ కరేడులోనే నిలపాలి

ఉలవపాడు, మార్చి 17 : ఆర్టీసీ బస్సును రాత్రి వేళలో కరేడు గ్రామంలోనే నిలపాలని గ్రామస్థులు ఆర్టీసీ అధికారులను కోరారు. నాలుగు రోజులుగా రాత్రి వేళ 8 గంటలు దాటితే సింగరాయకొండ నుంచి కరేడు వచ్చేందుకు బస్సు లేక ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుంది. ఏళ్ల తరబడి ఆర్టీసీ లాభనష్టాలతో పనిలేకుండా రాత్రి 10 గంటలకు వచ్చిన బస్సు గ్రామంలో నిలిపి తెల్లవారి జామున 4.30 గంటలకే ఆకుకూరలు, కూరగాయలు వ్యాపారస్తులతో ప్రయాణం మొదలయ్యేది.. అలాంటిది ఆర్టీసీ అధికారుల చర్యలతో ఉదయం 6గంటల వరకు బస్సు ఉండటం లేదు. దీంతో రాత్రివేళ కరేడు గ్రామానికి రావాలంటే వ్యయప్రయాసలు పడాల్సి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు.

నాగేంద్రుడికి కాకర్ల ప్రత్యేక పూజలు

కొండాపురం, మార్చి 17: మండలంలోని సాయిపేట పంచాయతీ మక్కెనవారిపాలెంలో వెలసియున్న నాగేంద్రుడికి ఉదయగిరి టీడీపీ- బీజేపీ-జనసేనల కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. చిలకలూరిపేటలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమానికి వెళ్తూ స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో మాట్లాడారు. అనంతరం సాయిపేట పంచాయతీలోని మక్కెనవారిపాలెంలో నాగేంద్రునికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్‌ను మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, గుడవళ్లూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు కుంకు మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.



నాగేంద్రుడికి పూజలు చేస్తున్న కాకర్ల

దినసరి కార్మికుల జీతాలు చెల్లించకుంటే సమ్మె

కావలి, మార్చి 17: కావలి పురపాలక సంఘంలో డైలీవేజ్ కింద పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించకుంటే సమ్మెకు దిగాల్సి వస్తోందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. కావలి జర్నలిస్ట్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మల్లె అంకయ్య, జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్ మాట్లాడుతూ డైలీవేజ్ కింద ఎప్పటి నుంచో పనిచేస్తున్న వారికి జీతాలు సక్రమం గా ఇవ్వకుండా కొందరికి మాత్రమే ఇచ్చి మిగతావారిని ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు. అలాగే ఆప్కాస్ విధానంలో డైలీవేజ్ కార్మికులను తీసుకోవాల్సింది పోయి ఎవరినో కొత్త వారిని తీసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎండ్లూరి ఆదినారాయణ, తన్నీరు వెంకటేష్, ఉపకార్యదర్శి ప్ర భా వతి, ఏఐటీయూసీ నాయకులు ఎండ్లూరి రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

లింగసముద్రం, మార్చి 17 : ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు లింగసముద్రం, పెదపవని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు ఎస్ కమల్‌కుమార్, గొర్రెపాటి మాల్యాద్రిలు తెలిపారు. ఆదివారం లింగసముద్రంలోని కేఆర్ జడ్పీ హైస్కూల్‌లోని పరీక్ష కేంద్రం, పెదపవని జడ్పీ హైస్కూల్ ఏర్పాట్లును పరిశీలించారు.



లింగసముద్రం పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న చీఫ్ సూపరింటెండెంట్ కమల్‌కుమార్

వలేటివారిపాలెం : మండలంలోని వలేటివారిపాలెం, పోకూరు హైస్కూళ్లలో సోమవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు జరగనున్నట్లు ఎంఈవో మల్లికార్జునరావు తెలిపారు. అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

టీడీపీలో చేరిన వైసీపీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి

కందుకూరు, మార్చి 17: వైసీపీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి మేడా మల్లికార్జున ఆపార్టీకి రాజీనామా చేసి ఆదివారం తన అనుచరులైన 15 కుటుంబాల వారితో కలిసి టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ యువనాయకుడు మేడా మల్లికార్జునకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని పట్టణంలో పాత, కొత్త నాయకులంతా కలిసి పనిచేసి సమష్టిగా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్న ఆలోచనతో వైసీపీకి రాజీనామా చేసినట్లు మేడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటూరి రాజేష్ అభిమానుల ఆత్మీయ సమావేశం

కందుకూరు: టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు, యువనేత ఇంటూరి రాజేష్ అభిమానుల ఆత్మీయ సమావేశం సోమవారం సాయంత్రం 4 గంటలకు కందుకూరులో నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయం నుంచి ఆదివారం ఓ ప్రకటనలో విడుదలైంది. పామూరు రోడ్డులోని ఇంటూరి రాజేష్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాజేష్ కూడా పాల్గొంటారని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలన్నారు.

ముస్లిం వీధికి రెండేళ్లుగా అందని తాగునీరు

అల్లూరు, మార్చి 17 : మండలంలోని నార్తుమోపూరులో ముస్లింవీధికి రెండేళ్లుగా తాగునీరు సరఫరా కావడం లేదు. ఈ ప్రాంతానికి తాగునీటిని అందించే మోటార్లు మరమ్మతులకు గురికావడంతో సరఫరా ఆగిపోయింది. ఈ విషయాన్ని స్థానికులు నగర పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తమ వద్ద నిధులు లేని కారణంగా మరమ్మతులు చేయలేమని చేతులెత్తేశారు. దీంతో చేసేది లేక బయటి ప్రాంతాల నుంచి తాగునీటిని తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటు ప్రధాన రహదారిలో వీధిలైట్లు మరమ్మతులకు గురికావడంతో ఈ ప్రాంతంలో రాత్రి సమయాల్లో బయటికి రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దీని గురించి పలుమార్లు అధికారులకు తెలుపుకున్నా ఫలితం లేకపోయిందని గత ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్న నాయకులను అడిగినా ఇప్పటికే అనేక నిధులు వెచ్చించామని ఇక వెచ్చించే పరిస్థితి లేదని చేతులెత్తేశారన్న ఆరోపణలున్నాయి. అసలే రంజాన్ మాసం కావడంతో ఉపవాసాలు ఉండే మహిళలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేకువజామున ఒకరి ఇంటికి ఒకరు వెళ్లి నిద్రలేపే కార్యక్రమాన్ని చేపట్టాలన్నా చీకటి కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మహిళలు స్థానిక టీడీపీ నాయకుడు నెల్లూరు నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా చొరవ తీసుకున్న ఆయన సొంత నిధులతో వీధిలైట్లు వేయించి మూడు రోజులుగా వాటర్ ట్యాంక్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముస్లిం వీధికి తాగునీటిని సరఫరా చేసే విధంగా శాశ్వత పరిష్కారం చూపాలని, మలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

గౌడ్‌లకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి

కలిగిరి, మార్చి 17: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషను ఏర్పాటు చేసి వారి జీవనప్రమాణాలు పెంపొందించడంతోపాటు, వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు తోట ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని తూర్పుగుడ్లదొనలో ఇటీవల పాము కాటుకు గురై చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పరిశిబోయిన కొండస్వామి అనే గీత కార్మికుడిని ఆదివారం పరామర్శించి కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయసాధన నిమిత్తం ఏర్పాటు చేసిన గౌడసేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీతపారిశ్రామికుల సంఘ సభ్యులు కోసూరు రాజశేఖర్, ఉప్పాల రామకృష్ణయ్య, చిన్న గోవింద్, మోర్ల వెంకటేశ్వర్లు, పంది పెంచలయ్య పాల్గొన్నారు.

నాగలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

బిట్రగుంట, మార్చి 17: బోగోలు మండలం నాగులవరంలో వెలసి ఉన్న గంగాపార్వతి సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆగ్రామానికి చెందిన శివమాలధారణ భక్తులు 48 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న వారు లయంలో ఇరుముడిలు కట్టుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శనానికి బయలుదేరి వెళ్లారు.



ఇరుముడులలో శ్రీశైలం బయలుదేరిన భక్తులు

జోరుగా నేతల ఎన్నికల ప్రచారం

బిట్రగుంట, మార్చి 17: బోగోలు మండలంలో పలు పార్టీల నేతలు ఎన్నికల ప్రచారాల ఊపు పెంచారు. ఆదివారం ఏపీ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు సీఆర్‌పాలెం, సిద్ధనపాలెం, అల్లిమడుగు అగ్రహారాల్లో పర్యటించి ఓటర్లతో మాట్లాడారు. కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగానైనా లేకపోతే బీఎస్పీ తరుపున పోటీలో ఉంటానన్నారు. ఆయన వెంట దళిత నేతలు కోవూరు బాబు, కావూరి బంగారయ్య, కప్పల నవీన్‌కుమార్, కాకాని రంగయ్య, సుబ్రహ్మణ్యం ఉన్నారు. స్వతంత అభ్యర్థిగా పోటీ చేస్తున్న పీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ మండలంలోని పలు గ్రామాలో ఎన్నికల ప్రచారం చేశారు. అల్లూరు మండలానికి చెందిన గ్రద్ధగుంట, బట్రకాగొల్లు, పల్లిపాడు, అల్లూరుపేట, నార్త్ అములూరు గ్రామాల నుంచి పలువురు సుధాకర్‌కు మద్దతుగా పార్టీలో చేరారు. బేతనీ పేటలో వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. దీంతో ప్రచారాలు ఊపందుకున్నాయి.